



# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

మంగళవారం 12 మే 2026 | Akshara Rekha Telugu Daily | వెల : 3/- | సంపుటి : 14 | సంచిక : 364 | పేజీలు : 8

## అహింసా మార్గంలోనే కాంగ్రెస్



- తమతో కలిసి రావాలన్న ప్రధాని మోదీ పిలుపును స్వాగతిస్తున్నాం
- 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అందుకునేందుకు కేంద్రంతో కలిసి నడుస్తాం
- కేంద్రం, రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకెళ్లాలి
- మా పార్టీలు, ఐడియాలజీ వేరైనా అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్న సీఎం

హైదరాబాద్

తమతో కలిసి రావాలన్న ప్రధాని పిలుపును స్వాగతిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ప్రధాని మోదీతో అధికారిక కార్య క్రమంలోనే పాల్గొన్నట్లు పేర్కొన్నారు. అందులో ఎలాంటి రాజకీయాలకు తావులేదన్న సీఎం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో కేంద్రంతో కలిసి వెళ్లేందుకు తమకు ఎటువంటి అభ్యంతరం లేదని చెప్పారు. వికసిత్ భారత్ లాగే విజన్ -2047 సాధనకు కేంద్రంతో కలిసి నడుస్తామని పునరుద్ఘాటించారు. విలేకరులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అందుకునేందుకు కేంద్రంతో కలిసి నడుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం, రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకెళ్లాలని తెలిపారు. తమ పార్టీలు, ఐడియాలజీ వేరైనా అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని ప్రకటించారు. ఎన్నిసార్లు కలిసినా కేంద్ర ప్రభుత్వం నుంచి ఆశించిన - మిగతా3లో



## విదేశీ మారక వ్యయాన్ని తగ్గించాలి

- ఆదా చేయడంతో పాటు సంపాదించాలి కూడా
- పశ్చిమాసియా ఉద్రిక్తతలపై కీలక వ్యాఖ్యలు
- విదేశీ మారక ద్రవ్య వ్యయాన్ని తగ్గించాలని విజ్ఞప్తి
- సీఐఐ వార్షిక బిజినెస్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్

## బండి భగీరథ్‌పై విచారణ మొదలుపెట్టండి

- డీజీపీకి రేవంత్‌రెడ్డి ఆదేశం
- బండి భగీరథ్‌పై నమోదైన కేసులో వెంటనే విచారణ మొదలుపెట్టాలన్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఈ నెల 8నే ఫిర్యాదు వస్తే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్న
- సిబ్బంది బిజీగా ఉన్నారన్న డీజీపీ
- కేసు దర్యాప్తును పర్యవేక్షించాలని కూకట్‌పల్లి డీసీపీకి ఆదేశం



హైదరాబాద్

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. బండి భగీరథ్‌పై నమోదైన కేసులో వెంటనే విచారణ మొదలుపెట్టాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ నెల 8నే ఫిర్యాదు వస్తే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీని సీఎం ప్రశ్నించారు. కేసు - మిగతా3లో



## ఎంకే స్టాలిన్‌తో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

- ఇతర పార్టీల నేతలతో కూడా!
- వైకో, అన్బుమణి, సీమన్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన విజయ్
- మంగళవారం వీసీకే నేత తరుమావళవన్‌ను కూడా కలవనున్నట్లు సమాచారం!

## ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు భారత్ తలొగ్గదని నిరూపించాం

- చంద్రయాన్ ప్రాజెక్టులో రోవర్ దిగేచోటును శివశక్తి పాయింట్ అని పేరు పెట్టాం
- “సోమనాథ్ దేవాలయ అభివృద్ధిలో శివుడి ఆశీస్సులు ఉన్నాయి
- సోమనాథ్ దేవాలయ రూపురేఖలు పూర్తిగా మారుస్తున్నాం
- సోమ్‌నాథ్ మహాదేవ్ ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకల్లో మోదీ



## కులవివక్షను రూపుమాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు



- టెన్ ప్లస్ టూ విధానం లేకపోవటం వల్ల పది తర్వాత డ్రాప్‌అవుట్లు పెరుగుతున్నాయి
- ఎల్‌బీ స్టేడియంలో విద్యా వారోత్సవాలను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- విద్యా వ్యవస్థలోనూ తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు గురైందని వెల్లడి
- 4 అంశాలలో తెలంగాణను నీతిఆయోగ్ అభినందించిందని వ్యాఖ్య

హైదరాబాద్

విద్యా వ్యవస్థకు సంబంధించి రూ.1100 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి, ఈ రంగంలోనూ తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు గురైందని తెలపారు. వివక్ష వల్లే 1969లో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైందని, అప్పటి నుంచి దశాబ్దాల పాటు పోరాడి తెలంగాణ సాధించుకున్నామని గుర్తు చేశారు. వర్సిటీలు నిర్లక్ష్యానికి గురైతే మన విద్యా వ్యవస్థ ప్రమాణాలు పడిపోతాయని గ్రహించామని, ఉత్తమ విద్యా ద్వారానే మంచి సమాజాన్ని నిర్మించుకోగలుగుతామని వెల్లడించారు. హైదరాబాద్ లోని ఎల్‌బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యా వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11 వేల టీచర్ల పోస్టులను - మిగతా3లో

## తెలంగాణలో కొత్త వాహనాల జోరు

- రోజుకు 2,900 వెహికిల్స్ కొనుగోళ్లు
- 2025-26లో మొత్తం 10.62 లక్షల కొనుగోళ్లు
- హైదరాబాద్‌కు పోటీగా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు
- ఆఖరున ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో 10.62 లక్షల నూతన వాహనాలు రోడ్డెక్కాయి. అంటే సగటున రోజుకు 2,900 కొనుగోళ్లు జరిగాయని రవాణా శాఖ అధ్యయనంలో వెల్లడైంది. ఈ విషయంలో హైదరాబాద్ జిల్లా (1,97,539)తో రంగారెడ్డి (1,87,044), మేడ్చల్ (1,75,630) జిల్లాలు బలంగా పోటీ పడుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఈ మూడు జిల్లాల్లోనే మొత్తం 5.60 లక్షల వాహనాలు కొత్తగా వచ్చాయి. అంటే రాష్ట్రంలో 50 శాతం వాహన కొనుగోళ్లు ఇక్కడే జరిగాయని అర్థమవుతోంది. ఈ మేరకు గత ఏడాది రిజిస్ట్రేషన్లు, తదితర అంశాలపై రవాణా శాఖ కీలక - మిగతా3లో



## జులై 1 నుంచి వీబీజీ రామ్‌జీ పథకం అమలు

- మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం స్థానంలో వీబీజీ రామ్‌జీ పథకం
- జులై ఒకటి నుంచి అమల్లోకి రానున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నోటిఫికేషన్ జారీ

## ఇక వారానికి 48 గంటలే పని

- ఓవర్‌టైమ్ పనికి అదనపు చెల్లింపు
- కొత్త లేబర్ కోడ్‌లపై కేంద్రం గెజిట్ నోటిఫికేషన్
- కొత్త లేబర్ కోడ్‌లపై తుది నిబంధనలతో 30 గెజిట్లు
- మే 8, 9 తేదీల్లో ప్రచురించిన కేంద్రం
- కనీస వేతనం లెక్కింపు సూత్రం తొలగింపు
- ఫ్లోర్ వేజ్‌ను ఇంకా ఖరారు చేయని కేంద్రం



# ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు భారత్ తలొగ్గదని నిరూపించాం

ప్రపంచంలోని ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు భారత్ తలొగ్గదని నిరూపించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అటల్ నేతృత్వంలో భారత్ సత్తా అంటే ప్రపంచానికి ఏమిటో చూపించామని గుర్తు చేశారు. గుజరాత్‌లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన సోమ్?నాథ్ మహాదేవ్ ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. వేదికపై నుంచి 75 ఏళ్ల పునర్నిర్మాణానికి గుర్తుగా ప్రత్యేక పోస్టల్ స్టాంపుతో పాటు 75 రూపాయల స్మారక నాణేన్ని ప్రధాని విడుదల చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం ప్రధాని సద్భావన మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు.



"సోమనాథ్ దేవాలయ అభివృద్ధిలో శివుడి ఆశీస్సులు ఉన్నాయి. సోమనాథ్ దేవాలయ రూపురేఖలు పూర్తిగా మారుస్తున్నాం. 1951లో సోమనాథ్ దేవాలయ పునర్నిర్మాణం చేపట్టాం. భారత్ తన ప్రాచీన సంస్కృతిని, వారసత్వాన్ని కూడా పరిరక్షించుకుంటుంది. సోమనాథ్ పునర్నిర్మాణ పనుల ద్వారా దీన్ని ప్రపంచానికి చాటాం. భారత్ అంటే వేల ఏళ్ల ఆధ్యాత్మిక చైతన్యం కలిగిన దేశం. అసత్యంపై ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని మన పూర్వీకులు నిరూపించారు. 1998 మే 11న ఇదేరోజు పోఖ్రాన్‌లో అణు పరీక్షలు చేపట్టాం. 1998లో అణు పరీక్షల ద్వారా భారత్ సత్తా చాటాం. అప్పటి అణుపరీక్షలు చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయాయి. అణు పరీక్షల తర్వాత అనేక ఆంక్షలు విధించారు ఇబ్బంది పెట్టారు. మనం ఎవరి ఆంక్షలకు తలొగ్గలేదు ధైర్యంగా నిలబడ్డాం. 1998 మే 13న మరో రెండు అణు పరీక్షలు నిర్వహించాం. అటల్ నేతృత్వంలో భారత్ సత్తా అంటే ప్రపంచానికి ఏమిటో చూపించాం. భారత్ ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు తలొగ్గదని నిరూపించాం. చంద్రయాన్ ప్రాజెక్టులో రోవర్ దిగేచోటును శివశక్తి పాయింట్ అని పేరు పెట్టాం. శివుడికి, చంద్రుడికి అవినాభావ సంబంధం ఉంది. సోమనాథ్ దేవాలయ సంపదను గజనీ, ఖిల్జీ అనేకసార్లు దోచుకున్నారు. ఎన్ని సార్లు దాడులు చేసినా సోమనాథ్ దేవాలయం సగర్వంగా నిలబడింది. భారత్ ఆధ్యాత్మిక శక్తి గురించి విధ్వంసకారులకు తెలియదు. సోమ్‌నాథ్ ఆలయంలో నిర్వహిస్తున్న 'అమృత్ మహోత్సవం'లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. సోమ్‌నాథ్ ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 'అభిషేకం', 'ధ్వజ పూజ'తో పాటు 'మహా పూజ'లో ఆయన పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా భారత వాయుసేనకు చెందిన 'సూర్యకిరణ్' టీమ్ నిర్వహించిన సాహసోపేతమైన విన్యాసాలు అబ్బురపరిచాయి. అనంతరం సోమ్ నాథ్ ఆలయ పునర్నిర్మాణానికి నాంది పలికిన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత ఆలయ ప్రాంగణంలో జరిగే కుంభాభిషేక క్రతువులో ప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వీ కూడా పాల్గొన్నారు.

అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన భారీ రోడ్‌షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సోమనాథ్ వీధులు మోదీ నామస్మరణతో మారుమోగాయి. హెలిప్యాడ్ నుంచి వీర్ హమీర్జీ సర్కిల్ వరకు సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల మేర సాగిన ప్రధాని రోడ్‌షోకు జనం భారీగా తరలివచ్చారు. దారిపొడవునా జాతీయ జెండాలు ఊపుతూ, నినాదాలు చేస్తూ ప్రధానికి ఘనస్వాగతం పలికారు. ఈ రోడ్‌షోలో భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. బంగాల్‌కు చెందిన జానపద కళాకారులు తమ సంప్రదాయ నృత్యాలతో రోడ్‌షోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. 1951లో భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ పునర్నిర్మిత ఆలయాన్ని ప్రారంభించారు. ఆ చారిత్రక ఘట్టానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ అమృత్ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

# జులై 1 నుంచి వీబీజీ రామ్‌జీ పథకం అమలు

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన వీబీజీ రామ్‌జీ పథకం జులై ఒకటి నుంచి అమల్లోకి రానుంది. ఈ మేరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నోటిఫికేషన్ వెలువరించింది. జులై ఒకటి నుంచి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో వీబీజీ రామ్‌జీ పథకం అమలవుతుందని పేర్కొంది. ఉపాధిహామీ పథకం స్థానంలో కొత్త పథకం వచ్చినప్పటికీ కూలీలకు ఎలాంటి అంతరాయం లేకుండా పని దినాలు లభిస్తాయని కేంద్రం స్పష్టం చేసింది. ఉపాధిహామీ కింద జారీచేసిన జాబ్ కార్డులు ఈ-కేవైసీ పూర్తయి ఉంటే కొత్త కార్డులు జారీచేసే వరకూ చెల్లుబాటు అవుతాయని తెలిపింది. ఒకవేళ ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్నప్పటికీ కూలీలకు పని కల్పిస్తారని తేల్చిచెప్పింది. జాబ్ కార్డులు లేని వారికి గ్రామ పంచాయతీల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించింది. వీబీజీ రామ్‌జీ పథకం విధివిధానాలు, వేతన చెల్లింపులు, సమస్యల పరిష్కార వ్యవస్థకు సంబంధించిన మార్గదర్శకాలను త్వరలోనే జారీచేస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ తెలిపింది. ఈ విషయంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సంప్రదించాల్సి ఉందని పేర్కొంది.



**'గ్రామీణాభివృద్ధి నిర్మాణంలో చారిత్రాత్మక మార్పు'**

మరోవైపు, వికసిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా, భారత గ్రామీణాభివృద్ధి నిర్మాణంలో ఇది ఒక చారిత్రాత్మక మార్పు అని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అభివర్ణించింది. ఈ పథకం ద్వారా జీవనోపాధి భద్రత, గ్రామీణ ఆదాయాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిని బలోపేతం చేయడమే ఈ చట్టం లక్ష్యమని పేర్కొంది. ఇక, వేతన చెల్లింపుల్లోనూ స్పష్టమైన చర్యలకు ప్రాధాన్యం ఇస్తామని కేంద్రం స్పష్టం చేసింది. కార్మికుల బ్యాంక్ లేదా పోస్టాఫీస్ ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానంలోనే వేతనాలు జమ చేస్తామని వెల్లడించింది. మస్టర్ రోల్ ముగిసిన 15 రోజుల్లోగా లేదా వారానికోసారి వేతనాలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. ఆలస్యం అయితే కార్మికులకు పరిహారం చెల్లించే నిబంధనలు కూడా ఉంటాయని పేర్కొంది.

**ఈ కొత్త చట్టంతో బెనిఫిట్స్ ఏంటి?**

ఇదిలా ఉండగా, వీబీజీ రామ్?జీ కొత్త చట్టం ప్రకారం గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక సంవత్సరానికి 125 రోజుల ఉపాధి హామీ కల్పించనున్నట్లు కేంద్రం ఇదివరకే పేర్కొంది. ప్రస్తుతం ఎంఎన్‌ఆర్‌ఈజీఏ కింద అమల్లో ఉన్న 100 రోజుల ఉపాధి హామీతో పోలిస్తే ఇది 25 రోజులు ఎక్కువ. గ్రామీణ జీవనోపాధి భద్రత, ఆదాయ వృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ చట్టం తోడ్పడుతుందని కేంద్రం చెబుతోంది. మరోవైపు, 2026-27 ఆర్థిక సంవత్సరానికి గ్రామీణ ఉపాధి కార్యక్రమాల కోసం రూ.95,692 కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించామని కేంద్రం తెలిపింది. రాష్ట్రాల వాటా కలిపితే మొత్తం వ్యయం రూ.1.51 లక్షల కోట్లకు మించి ఉంటుందని అంచనా వేసింది. ఇది గ్రామీణ ఉపాధి రంగంలో ఇప్పటివరకు చేసిన అత్యధిక కేటాయింపులలో ఒకటని ప్రభుత్వం వెల్లడించింది.

**గ్రామీణ కార్మికుల హక్కులను బలహీనపరిచే ప్రయత్నం : కాంగ్రెస్**

మరోవైపు, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త చట్టంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇది కేవలం ప్రచారానికే పరిమితమైన చర్య అని ఆరోపించింది. గ్రామీణ కార్మికుల హక్కులను బలహీనపరిచే ప్రయత్నమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. కొత్త చట్టం గురించి ఇప్పటివరకు స్పష్టమైన కార్యాచరణ వివరాలు వెల్లడించలేదని పేర్కొన్నారు. జులై 1 నుంచి అమలు చేయాలంటే ఇప్పటికి అన్ని నిబంధనలు సిద్ధంగా ఉండాల్సిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో అర్థవంతమైన చర్చలు జరపకుండా కేవలం ప్రకటనలకే పరిమితం అవుతున్నారని ఆరోపించారు. ఈ చట్టం ఇచ్చే ఏకైక గ్యారంటీ అధిక కేంద్రీకరణ మాత్రమేనని ఆయన? వ్యాఖ్యానించారు. గ్రామీణ భారత కుటుంబాల ఉపాధి హక్కు, వేతన హక్కులను కేంద్రం దెబ్బతీస్తోందని ఆయన మండిపడ్డారు.

# ఇక వారానికి 48 గంటలే పని

కార్మిక, ఉద్యోగ వర్గాలకు శుభవార్త. వారానికి 48 గంటల పని పరిమితి, తప్పనిసరిగా వారానికొక విశ్రాంతి దినం, ఓవర్‌టైమ్ పనికి అదనపు చెల్లింపుపై కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్లను జారీచేసింది. దీంతో గతంలో నాలుగు కార్మిక కోడ్‌లలో చేసిన ఈ ప్రతిపాదనలు అధికారిక హోదాను పొందాయి. దేశవ్యాప్తంగా కంపెనీలు వీటిని ఇక కచ్చితంగా పాటించాల్సిందే. వాస్తవానికి నాలుగు కార్మిక కోడ్‌లు 2025 నవంబరు 21 నుంచే అమల్లోకి వచ్చాయి. అయితే మే 8, 9 తేదీల్లో వాటికి సంబంధించిన తుది నిబంధనలు, నియమాలతో కేంద్ర ప్రభుత్వం దాదాపు 30 అధికారిక గెజిట్‌లను ప్రచురించింది. దీంతో ఈ కార్మిక సంస్కరణల ప్రక్రియ పూర్తయింది.



**కనీస వేతనం లెక్కింపు సూత్రం తొలగింపు**

కేంద్ర సర్కారు తాజాగా ప్రచురించిన గెజిట్ నోటిఫికేషన్లలోని అత్యంత కీలకమైన అంశం కార్మికుల కనీస వేతనం. కేంద్రం తొలుత విడుదల చేసిన నాలుగు కార్మిక కోడ్‌ల ముసాయిదాలో కనీస వేతనాన్ని ఎలా లెక్కించాలి అనే దానిపై స్పష్టమైన ఫార్ములాను, ప్రమాణాలను పేర్కొంది. కానీ, తాజాగా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్లలోని తుది నిబంధనలలో ఆ లెక్కింపు సూత్రాన్ని ప్రభుత్వం తొలగించింది. దీనికి బదులుగా, కనీస వేతన ప్రమాణాలను భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక లేదా సాధారణ ఉత్తర్వు ద్వారా విడిగా ప్రకటిస్తుందని స్పష్టంచేసింది. కనీస జీవన ప్రమాణం, దుస్తులు, గృహవసతి వంటి వాటితో పాటు సముచితంగా భావించే ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎప్పటికప్పుడు కనీస వేతనాన్ని నిర్ణయిస్తామని కేంద్ర ప్రభుత్వం కొత్త వేతన నిబంధనలు చెబుతున్నాయి.

**ఫ్లోర్ వేజ్‌ను ఇంకా ఖరారు చేయని కేంద్రం**

కేంద్ర ప్రభుత్వం 29 పాత కార్మిక చట్టాలను రద్దు చేసి, తీసుకొచ్చిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌లలో 'వేతనాల కోడ్ 2019' అనేది అత్యంత ముఖ్యమైన మొదటి కోడ్. ఈ వేతనాల కోడ్‌లోని సెక్షన్ 9 అనేది కేంద్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో 'ఫ్లోర్ వేజ్' (కనీస ప్రాథమిక వేతనం)ను నిర్ణయించే చట్టపరమైన అధికారాన్ని ఇస్తుంది. దీని ప్రకారం, దేశంలోని వివిధ భౌగోళిక ప్రాంతాలకు వేర్వేరు కనీస వేతనాలను కేంద్ర సర్కారు నిర్ణయించొచ్చు. కనీస ప్రాథమిక వేతనం (ఫ్లోర్ వేజ్) నిర్దిష్ట తుది మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం ఇంకా ఖరారు చేయలేదు. ఒక సెంట్రల్ అడ్వైజరీ బోర్డు, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపిన తర్వాతే దీనిపై తుది నిర్ణయాన్ని ప్రకటిస్తారని తెలుస్తోంది. కేంద్రం ఒకసారి ఫ్లోర్ వేజ్‌ను ప్రకటిస్తే, దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ రాష్ట్ర కార్మికులకు అంతకంటే తక్కువ కనీస వేతనాన్ని నిర్ణయించడానికి వీలు ఉండదు. రాష్ట్రాలు తమ పరిధిలో కనీస వేతన చట్టాలను చేసేటప్పుడు కేంద్ర ఫ్లోర్ వేజ్‌ను ఒక ప్రాథమిక బెంచ్‌మార్క్‌గా కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది.

**కార్మిక సంఘాల వాదన ఇదీ**

2700 క్యాలరీల ఆహారం, దుస్తులు, ఇల్లు, పిల్లల చదువుల ప్రాతిపదికన కార్మికుల కనీస వేతనాన్ని నిర్ణయిస్తామని నాలుగు కార్మిక కోడ్‌ల ముసాయిదాలో ప్రతిపాదించారు. అయితే ఈ లెక్కింపు సూత్రాన్ని, గెజిట్ నోటిఫికేషన్లలోని తుది నియమాల నుంచి తొలగించడాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కనీస వేతనానికి కచ్చితమైన ఫార్ములా అనేది లేకపోతే భవిష్యత్తులో ప్రభుత్వాలు కార్మికుల వాస్తవ ఖర్చులను పట్టించుకోకుండా, ఏకపక్షంగా తక్కువ వేతనాన్ని నిర్ణయించే ముప్పు ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఒకే రకమైన శ్రమకు ఒకే విధమైన కనీస వేతనం ఉండాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. భౌగోళిక ప్రాంతాల ఆధారంగా వేర్వేరు ఫ్లోర్ వేజ్‌లను నిర్ణయిస్తే, అది వెనుకబడిన రాష్ట్రాల కార్మికులను మరింత పేదరికంలోకి నెట్టడమే అవుతుందని వాదిస్తున్నాయి.

## ఎంకే స్టాలిన్‌తో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌ను ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత ఆయన వివిధ పార్టీల నేతలతోనూ మర్యాదపూర్వంగా కలిసి, వారితో మాట్లాడారు. తమిళనాడు 17వ అసెంబ్లీ తొలి సమావేశాలు ఈ రోజు అంటే మే 11న ప్రారంభమయ్యాయి. నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు ఈ రోజు ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీ మొదటి రోజు సమావేశాలు ముగిసిన తర్వాత, సీఎం విజయ్?, మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ ఇంటికి వెళ్లారు. ఆయనకు డీఎంకే శాసనసభ కమిటీ అధ్యక్షుడు ఉదయనిధి స్టాలిన్ స్వాగతం పలికారు. స్టాలిన్ పుష్పగుచ్ఛం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం విజయ్, స్టాలిన్‌కు శాలువా కప్పి సత్కరించారు. వారితో కొద్దిసేపు మాట్లాడిన తర్వాత సీఎం విజయ్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ భేటీపై స్టాలిన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన గౌరవనీయులు విజయ్, నన్ను కలిసి, నాకు గ్రీట్ చేశారు. నేను కూడా వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశాను. సలహాలు ఇచ్చాను" అని పేర్కొన్నారు.

**అన్ని పార్టీల నేతలను కలుస్తున్న విజయ్!**

ఆ తర్వాత విజయ్, ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైకోను కలిశారు. ప్రభుత్వ ఏర్పాటులో తనకు మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆ తరువాత వైకో మాట్లాడుతూ, "తమిళనాడులో రాజకీయ పరిస్థితి మారిందని నేటి సంఘటనలు స్పష్టంగా చూపిస్తున్నాయి. వివిధ పార్టీల నేతల ఇళ్లకు వెళ్లి, వారిని కలవడం ముఖ్యమంత్రి విజయ్ ఉదారతను, రాజకీయ పరిపక్వతను తెలియజేస్తోంది. ఇది తమిళనాట ఆరోగ్యకరమైన రాజకీయాలను అభివృద్ధి చేయాలనే ఆయన ఉద్దేశాన్ని తెలియజేస్తోంది. విజయ్ సంస్కారం నన్ను ఆశ్చర్యపరిచింది. ఆయన నన్ను కలిసినప్పుడు, నా ప్రసంగాలను అభిమానినని చెప్పాడు. అయితే నేను విజయ్‌కు ఎలాంటి సలహాలు ఇవ్వలేదు. కేవలం ఆయనను అభినందించాను. నిజానికి ఆయన బీజేపీని తమిళనాడు నుంచి తరిమివేశారు. విజయ్ అన్నా శైలిలో వ్యవహరిస్తున్నారు. 1967లో డీఎంకే గెలిచి అధికారంలోకి వచ్చినప్పుడు, అన్నా ప్రతిపక్ష నేతలందరినీ కలిశారు. ఇప్పుడు విజయ్ కూడా అదే శైలిలో వ్యవహరిస్తున్నారు" అని అన్నారు.

**సీమన్, అన్బుమణితో భేటీ**

తర్వాత చెన్నైలో నీలన్‌కరైలో ఉన్న నామ్ తమిళర్ కచ్చి (ఎన్‌టీపీ) ప్రధాన సమన్వయకర్త సీమన్ నివాసానికి విజయ్ వెళ్లారు. ఆయనను సాదరంగా ఆహ్వానించిన సీమన్ శాలువ కప్పి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పీఎంకే నేత అన్బుమణి రామదాస్ ఇంటికి విజయ్ స్వయంగా వెళ్లి కలిశారు. అన్బుమణి భార్య, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఫొటో దిగారు. ఇక మంగళవారం ఆయన వీసీకే నేత తరుమావళవన్‌ను కూడా కలవనున్నట్లు తెలుస్తోంది.

**చరిత్ర సృష్టించిన విజయ్**

మే 4న విడుదలైన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాలు గెలుచుకొని అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు, వీసీకే, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ వంటి పలు పార్టీల శాసన సభ్యుల మద్దతు ఇవ్వడంతో ఆయనను ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు గవర్నర్ ఆర్లేకర్ ఆహ్వానించారు. దీనితో టీవీకే నేత విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు 9 మంది మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేసినవారిలో ఉన్నారు. కాగా, 17వ శాసనసభ తొలి సమావేశాలు ఈ రోజు ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యాయి. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ ముఖ్యమంత్రులు పళనిస్వామి, పన్నీర్ సెల్వం కూడా ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేశారు. తమిళనాడు అసెంబ్లీలో ప్రస్తుతం సభ్యుల సంఖ్య 233గా ఉంది. ముఖ్యమంత్రి విజయ్ తిరుచ్చి ఈస్ట్ ఎమ్మెల్యే స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఒక స్థానం ఖాళీగా ఉంది. కాగా, మంగళవారం (మే 12) స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగుతుంది. మే 13న ముఖ్యమంత్రి విజయ్? శాసన సభలో తన ప్రభుత్వ మెజారిటీని నిరూపించుకోవాల్సి ఉంటుంది.

## విదేశీ మారక వ్యయాన్ని తగ్గించాలి



పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి దేశ పౌరులకు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తులకు మద్దతుగా కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి సమయంలో దేశ ప్రజలు, వ్యాపార సంస్థలు విదేశీ మారక ద్రవ్య వినియోగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో దేశానికి మరింత విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించే దిశగా కృషి చేయాలని సూచించారు. దిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక బిజినెస్ సమ్మిట్?-2026లో ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'యుద్ధం ఇంకా కొనసాగుతోంది. ఆదివారం జరిగిన పరిణామాలను చూస్తే కూడా కాల్పుల విరమణ ఇప్పటికీ చాలా దూరంలో ఉందని మనందరికీ అర్థమవుతోంది. మన ప్రధానంత్రి మనందరినీ కోరినట్లుగా పౌరులుగా మనం విదేశీ మారకద్రవ్యం అవసరమయ్యే అన్ని విషయాలపై మన ఖర్చును తగ్గించుకోవచ్చు. పౌరులుగా మన జీవితాల్లో విదేశీ మారక ద్రవ్య వినియోగాన్ని తగ్గించేందుకు ఏం చేయగలమో గుర్తించాలి. విదేశీ మారకాన్ని ఆదా చేయడం చాలా ముఖ్యం' అని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

**'ఆదాతో పాటు సంపాదన కూడా ముఖ్యమే'**

కేవలం ఆదా చేస్తే సరిపోదని, ఎగుమతులు, సేవలు, వ్యాపారాల ద్వారా మరింతగా సంపాదించాల్సిన అవసరం ఉందని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. రెండు పనులు సమాంతరంగా జరగాలని తెలిపారు. ఒకవైపు ఖర్చును తగ్గించి, మరోవైపు దేశానికి మరింత విదేశీ మారక ద్రవ్యాన్ని తీసుకురావాలని చెప్పారు. ప్రధాని మోదీ చేసిన పిలుపును పునరుద్ఘాటిస్తూ, వ్యాపార వర్గాలు, పౌరులు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అశ్వినీ వైష్ణవ్ కోరారు. మీ సంస్థల్లో, వ్యాపారాల్లో, మీ సామర్థ్యానికి తగ్గట్టుగా దేశానికి ఉపయోగపడే విధంగా సాధ్యమైనంత చేయండి అని పిలుపునిచ్చారు.

**రాహుల్‌పై బీజేపీ ఘాటు వ్యాఖ్యలు**

ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ విజ్ఞప్తిపై రాహుల్ గాంధీ చేసిన విమర్శలకు బీజేపీ ఘాటుగా ప్రతిస్పందించింది. కాంగ్రెస్ రాజకీయాలు దేశ నిర్మాణం కోసం కాకుండా కేవలం అధికార రాజకీయాలకే పరిమితమయ్యాయని బీజేపీ ఐటీ విభాగం అధిపతి అమిత్ మాలవీయా ఆరోపించారు. ప్రజలను మోదీ త్యాగాలు చేయమని అడగలేదని, దేశ ప్రయోజనాల దృష్ట్యా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని మాత్రమే కోరారని చెప్పారు. సవాళ్లను ఎదుర్కోవడంలో ప్రజల భాగస్వామ్యాన్ని కోరడం, నిజ పరిస్థితులను ప్రజలకు తెలియజేయడమే బాధ్యతాయుత నాయకత్వమని మాలవీయ అన్నారు.

**'దేశ ప్రయోజనాల కోసమే పిలుపు'**

'ఇంధనాన్ని ఆదా చేయడం, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం, విదేసీ మారక ద్రవ్యాన్ని కాపాడటం, ఆత్మనిర్భరతను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రధాని పిలుపునిచ్చారు. జాతీయ ప్రయోజనాల కోసం ప్రజా భాగస్వామ్యాన్ని కోరడం కాంగ్రెస్‌కు ఉపదేశంలా కనిపిస్తోంది. ఎందుకంటే వారి రాజకీయాలు దేశ నిర్మాణం కోసం కాదు, అధికారాన్ని కాపాడుకోవడానికే పరిమితమయ్యాయి. ప్రజలను బాధ్యతగా వ్యవహరించాలని కోరడం వైఫల్యమైతే, మీకు ఇష్టమైన నెహ్రూ కూడా కాంప్రమైజ్డ్ ప్రధానినా? ఇతర దేశాల్లో యుద్ధాలు జరిగితే ద్రవ్యోల్బణ రూపంలో భారత్‌పై ప్రభావం పడుతుందని నెహ్రూ స్వయంగా చెప్పారు. అప్పుడు అది కూడా సాకేనా? లేక బాధ్యతాయుత నాయకత్వమా?' అని మాలవీయా ప్రశ్నించారు. దీనికి సంబంధించి నెహ్రూ చేసిన పాత ప్రసంగ వీడియోను కూడా మాలవీయ షేర్ చేశారు. అందులో కొరియా లేదా అమెరికా వంటి దేశాల్లో యుద్ధాలు జరిగితే భారత్‌పై ప్రభావం పడుతుందని నెహ్రూ చెప్పినట్లు పేర్కొన్నారు.

# బండి భగీరథ్‌పై విచారణ మొదలుపెట్టండి

-మొదటిపేజీ తరువాయి

వివరాలను రేవం త్‌రెడ్డికి డీజీపీ వివరించారు. ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లలో సిబ్బంది బిజీగా ఉన్నారని తెలిపారు. కేసు సమగ్ర విచారణ కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి డీజీపీని ఆదేశించారు. బండి భగీరథ్ కేసు దర్యాప్తును పర్యవేక్షించాలని కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్‌ను డీజీపీ ఆదేశించారు. కేసు పర్యవేక్షణ బాధ్యతలు డీసీపీ అప్పగించారు. పోక్సో కేసు కావడంతో దర్యాప్తును మహిళా అధికారికి అప్పగించారు.

**విచారణ కోసం ప్రత్యేక బెంచ్ ఏర్పాటు**

మరోవైపు బండి భగీరథ పోక్సో కేసుపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ స్పందించింది. సీపీ నుంచి కమిషన్ ఛైర్‌పర్సన్ కొత్తకోట సీతాదయాకర్ రెడ్డి వివరాలు తెప్పించుకున్నారు. పోక్సో కేసు విచారణ కోసం ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేశారు.

**బండి భగీరథ్ కేసుతో బీజేపీకి సంబంధంలేదు**

బండి భగీరథ్ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కేసుతో బీజేపీకి సంబంధం లేదని స్పష్టం చేశారు. బండి సంజయ్ కుటుంబీకుల జోక్యం ఉంటే విచారణ చేయించాలని కోరారు. బండి సంజయ్ కుటుంబంలో జరిగిన అంశం బీజేపీకి సంబంధం లేదన్నారు. బండి సంజయ్ తమ నాయకుడని, కేంద్రమంత్రిని పేర్కొన్నారు. బండి సంజయ్‌కు కేసుతో సంబంధం లేదన్న ఆయన, కేసుతో సంజయ్‌కు సంబంధం ఉంటే ఆయనపై చట్టపరమైన చర్యలు ఉంటాయని వెల్లడించారు.

**బండి సంజయ్ కేసు దర్యాప్తును ప్రభావితం చేయొద్దు**

కేంద్రమంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యుడిపై ఆరోపణలు వచ్చాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఘటనపై నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని బాధ్యతగల కేంద్రమంత్రి బండి సంజయ్‌గా ఆదేశించాలని, బండి సంజయ్ కేసు దర్యాప్తును ప్రభావితం చేయొద్దని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలని పోలీసులకు ఆదేశించామని గుర్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వెళ్తే పోలీసులైనా రేపు కోర్టు ముందు దోషులుగా నిలబడాల్సి వస్తుందని హెచ్చరించారు.

**అసలేం జరిగింది**

భగీరథ్‌పై సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శుక్రవారం పోక్సో కేసు నమోదైంది. తన కుమార్తెను భగీరథ్ వేధిస్తున్నారంటూ ఓ బాలిక(17) తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు సెక్షన్ 11 రెడ్‌విత్ 12 ఆఫ్ పోక్సో యాక్ట్, బీఎన్‌ఎస్ 74, 75 సెక్షన్ల కింద శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు. మరోవైపు బాలికతోపాటు ఆమె తల్లిదండ్రులు నగదు కోసం తనను బెదిరిస్తున్నారని శు క్రవారమే బండిభగీరథ్ కరీంనగర్ టూటౌన్ ఠాణాలో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై కేసు నమోదైంది.

**భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులోని వివరాలు**

బాలికకు ఓ కామన్‌ఫ్రెండ్ ద్వారా సాయి భగీరథ్‌తో పరిచయం ఏర్పడింది. గతేడాది డిసెంబరు 31వ తేదీన భగీరథ్ ఆమెను మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్?నకు తీసుకువెళ్లి బలవంతంగా మద్యాన్ని తాగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం అసభ్యంగా తాకేందుకు ప్రయత్నించగా తప్పించుకొని వచ్చినట్లుగా కంప్లైంట్?లో వెల్లడించారు. అంతకుముందు అక్టోబరు నెలలో సైతం నానక్‌రాంగూడలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఉండిపోవాలని బలవంతం చేసినట్లు పేర్కొన్నారు. సుచిత్ర సర్కిల్‌లోని తమ ఇంటి సమీపంలోనూ అసభ్యకరంగా వ్యవహరించేందుకు ప్రయత్నించినట్లుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిర్మల్‌లో తన కుమార్తెపై తప్పుడు ఫిర్యాదు చేయించారని బాధితురాలి తల్లి వాపోయారు. తీవ్ర మానసిక, శారీరక వేదనకు గురైన తన కుమార్తె జనవరి 19, 26వ తేదీల్లో బలవన్మరణానికి యత్నించిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**బండి భగీరథ్ ఇచ్చిన ఫిర్యాదు వివరాలు**

మరోవైపు భగీరథ్ ఇచ్చిన ఫిర్యాదుపై కరీంనగర్ పోలీసులు నమోదు చేసిన కేసులోని వివరాల మేరకు.. స్నేహం పేరుతో ఆ అమ్మాయి తనకు దగ్గరైందని భగీరథ్ తన కంప్లైంట్?లో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆమె కుటుంబంలో జరిగే వేడుకలకు హాజరైనట్లుగా తెలిపాడు. ఆమె కుటుంబ సభ్యులు, ఇతర ఫ్రెండ్స్?తో కలిసి విజయవాడ, అరుణాచలం, తిరుమల ఆలయాలకు కలిసి వెళ్లామన్నారు. కొన్ని రోజుల తర్వాత వారి ప్రవర్తనలో మార్పు వచ్చిందని అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని తనను బలవంతపెట్టారని భగీరథ్ ఆరోపించారు. అందుకు తాను తిరస్కరించడంతో నగదు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారన్నారు.

ఒకవేళ వారు అడిగిన డబ్బు ఇవ్వకుంటే తప్పుడు కేసు పెడతామని బెదిరించారని ఆ భయంతో తాను రూ.50 వేలు ఇచ్చినట్లు వెల్లడించారు. అయితే, ఐదు కోట్ల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని, ఒకవేళ ఇవ్వకుంటే అమ్మాయి తల్లి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించారని పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు అమ్మాయితోపాటు ఆమె తల్లిదండ్రులిద్దరిపై బీఎన్‌ఎస్(భారతీయ న్యాయ సంహిత) సెక్షన్ 308(5), 351(2), 61(2) రెడ్‌విత్ 3(5)ల కింద కేసు నమోదు చేశారు.

## కులవివక్షను రూపుమాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

-మొదటిపేజీ తరువాయి

భర్తీ చేసిందన్న సీఎం 60 రోజుల్లోనే పరీక్షలు నిర్వహించి, నియామకపత్రాలు అందించామని తెలిపారు. 20 ఏళ్లపాటు ప్రభుత్వ టీచర్లకు పదోన్నతులు ఉండలేదని ఆరోపించారు. వివాదాలకు తావులేకుండా 36 వేల మంది టీచర్లను బదిలీ చేశామని అన్నారు. 4 అంశాల్లో తెలంగాణను నీతిఆయోగ్ అభినందించిందని గుర్తు చేశారు. 27 వేల పాఠశాలల్లో 19 లక్షల మంది పేద విద్యార్థులు చదువుతున్నారని. రాష్ట్రంలో విద్యార్థులు, టీచర్ నిష్పత్తి 17:1 గా ఉందని అన్నారు.

**పది తర్వాత డ్రాప్‌అవుట్లు పెరుగుతున్నాయి**

ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఉన్న లోపాలను మనం అధిగమించాలని సీఎం తెలిపారు. ఫలితాల్లో ప్రైవేటుతో పోలిస్తే ఎందుకు వెనకబడి ఉన్నామో ఆలోచించాలని కోరారు. కమిషన్ సిఫార్సుల ప్రకారం విద్యాశాఖకు నిధులు 15శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. విదేశాల్లో విద్యా విధానంపై అధ్యయనం చేయాలని టీచర్లను పంపిస్తున్నామని, ఇప్పటికే కొంతమంది టీచర్లు ఫిన్లాండ్‌లో అధ్యయనం చేసి వచ్చారని పేర్కొన్నారు. విద్యతో పాటు పిల్లలను సాంకేతిక నైపుణ్యాలు, క్రీడల్లో తీర్చిదిద్దాలని, విద్యారంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని వెల్లడించారు. మనం మాత్రం ఇంకా కాలం చెల్లిన సిలబస్‌నే కొనసాగిస్తున్నామని, టెన్ ప్లస్ టూ విధానం లేకపోవటం వల్ల పది తర్వాత డ్రాప్‌అవుట్లు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బలవర్థకమైన పోషకాహారం పెట్టాలని నిర్ణయించామని, మధ్యాహ్న భోజనంతో పాటు బ్రేక్‌ఫాస్ట్ పథకం పెట్టాలని నిర్ణయించామని, బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కొన్ని స్కూళ్లల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని రేవంత్ రెడ్డి తెలిపారు. 16 ఏళ్లుగా హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోతే ఈ ప్రభుత్వం పెంచిందని, 10 ఏళ్ల తర్వాత ఈ ప్రభుత్వమే విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచిందని గుర్తు చేశారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు అంటూ కులానికొక రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశారని, వేర్వేరు రెసిడెన్షియల్స్ వల్ల కులవివక్ష పెరుగుతుందని తాము గ్రహించామని తెలిపారు. కులవివక్షను రూపుమాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామని, ప్రభుత్వ పాఠశాలలు దేశ భవిష్యత్‌ను నిర్మించే వేదికలుగా మారాలని కోరారు.

క్యూర్ ప్రాంతంలో పాఠశాలల అభివృద్ధికి కేటాయించిన పలు కార్యక్రమాలకు సీఎం శ్రీకారం చుట్టారు. ఎల్?బి స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్?ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు కేకే, ఎమ్మెల్సీ కోదండరాం, విద్యా కమిషన్ ఛైర్మన్? ఆకునూరి మురళీ, వర్సిటీల వీసీలు హాజరయ్యారు. విద్యా వారోత్సవాల్లో పాల్గొనేందుకు పలు ప్రాంతాల నుంచి విద్యార్థులు తరలి వచ్చారు.

# అహింసా మార్గంలోనే కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

మద్దతు రాలేదన్న ఆయన 2 గంటలు సమయమిస్తే తమ ప్రణాళికను ప్రధానికి వివరిస్తామన్నారు. మెట్రోపాలిటన్ నగరాలకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని కోరినట్లు చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై నమోదైన కేసు అంశంపై సైతం సీఎం స్పందించారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైందన్నారు. ప్రధాని పర్యటన భద్రతా ఏర్పాట్ల వల్ల, సుమారు పదివేల మంది పోలీసులు అందులో నిమగ్నం కావడం వల్లే దర్యాప్తు ఆలస్యమైందని, ప్రస్తుతం పోలీసులు దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు. మహిళా ఐపీఎస్ రితురాజ్‌ను విచారణాధికారిగా నియమించామని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని, ఎవరినీ వదిలిపెట్టబోమని వెల్లడించారు. బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసు చాలా సున్నితమైన అంశమని ఇందులో చట్టం గురించి అన్ని అంశాలు తెలిసిన బీఆర్ఎస్ నాయకుడు మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. ఆయన వద్ద ఏవైనా ఆధారాలు ఉంటే సైబరాబాద్ పోలీసు కమిషనర్‌కు ఇవ్వాలని సూచించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో జరిగిన అధికారిక సమావేశంలో తెలంగాణ అభివృద్ధికి అనేక కీలక అంశాలను ప్రస్తావించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాను అడిగిన అంశాలను ప్రధాని కూడా అంగీకరించారని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సహకారం తప్పనిసరిగా అవసరమని స్పష్టం చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రాన్ని ఏమీ అడగలేదని, కానీ తమ ప్రభుత్వం తెలంగాణ హక్కుల కోసం పోరాడుతోందన్నారు. రీజనల్ రింగ్ రోడ్, మెట్రో విస్తరణ, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, ఎయిర్‌పోర్టులు, మూసీ ప్రాజెక్టు, నేషనల్ హైవేల వంటి ప్రాజెక్టుల కోసం కేంద్రం సహకరించాలని కోరినట్లు తెలిపారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి ప్రధాని మోదీ కూడా సానుకూలంగా తెలిపారని వెల్లడించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హక్కులు సాధించుకోవడం తమ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మాదిరి తాను వ్యవహరించబోమని, ఆలా చేయడం ద్వారా రాష్ట్రానికి నష్టం తప్ప లాభం ఉండదని వివరించారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం అంటే తనను అన్నట్లేనని వ్యాఖ్యానించిన సీఎం బీజేపీ విభజన రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ముస్లింలు, క్రైస్తవులు, మావోయిస్టులు సహా అందరూ ఈ దేశ పౌరులేనన్న సీఎం రేవంత్ రెడ్డి వారిని వేరు చేసి చూడడం సరికాదని హితవు పలికారు. బీజేపీ వ్యతిరేకించే వారిని ఖతం చేయడం వారి సిద్ధాంతమైతే కాంగ్రెస్ మాత్రం అందుకు భిన్నంగా అహింస మార్గంలో ముందుకు వెళుతుందని వెల్లడించారు.

మావోయిస్టుల సమస్యపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుల్లెట్ కాదు బ్యాలెట్ అనే విధానంతో ముందుకెళ్లామని, అందుకే 818 మంది మావోయిస్టులు ఇప్పటి వరకు తెలంగాణలో లొంగిపోయారని చెప్పారు. దేశంలో ఎక్కడా ఇంత పెద్ద సంఖ్యలో లొంగుబాటు జరగలేదని వివరించారు. మావోయిస్టులను జన జీవన స్రవంతిలోకి తీసుకురావడాన్ని తెలంగాణ ప్రభుత్వం విజయంగా భావిస్తోందన్న సీఎం మావోయిస్టు అగ్రనేత గణపతి వంటి నాయకులు కూడా లొంగిపోతే వైద్య సహాయం, ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. మనుషుల ప్రాణాలకు విలువ ఇవ్వడమే కాంగ్రెస్ సిద్ధాంతమని, హింసతో సమస్యలు పరిష్కారం కావని ఆయన స్పష్టం చేశారు.

సంక్షోభంలోకి నెట్టారు : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం బహిరంగ సభలో చేసిన పలు సూచనలను సీఎం రేవంత్ రెడ్డి తప్పుబట్టారు. లోపభూయిష్టమైన విదేశాంగ విధానాన్ని కప్పిపుచ్చుకోడానికే ప్రధాని ఆ వ్యాఖ్యలు చేశారని స్పష్టం చేశారు. మోదీ ఫారిన్ పాలసీని సీఎం తీవ్రంగా విమర్శించారు. బంగారం కొనొద్దు, విమానాల్లో ప్రయాణం చేయొద్దని ప్రజలకు పిలుపునివ్వడం మోదీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. విదేశాంగ విధానంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని, ప్రతిపక్షాల సూచనలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించి స్పష్టమైన విధానం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనుభవ రాహిత్యం, అహంకారం వల్లే దేశాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని విమర్శించారు. జెమిని సర్కస్?లాగా బీజేపీ ఎన్నికల వ్యూహం ఉంటుందని ఎద్దేవా చేశారు.

**2029లో జమిలికి అవకాశం!**

మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన, జమిలి ఎన్నికలపై కూడా సీఎం స్పందించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయవచ్చని తెలిపారు. లోక్‌సభ సీట్ల పెంపుపై స్పష్టమైన ఫార్ములా లేదని, దానిపైనే అన్ని రాష్ట్రాలకు అభ్యంతరాలు ఉన్నాయని పేర్కొన్నారు. 2029లో జమిలి ఎన్నికలకు అవకాశం ఉండొచ్చన్నారు. బీజేపీకి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని ఆరోపించిన సీఎం గవర్నర్లు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.

తుమ్మిడిహట్టి ప్రాజెక్టు, ధాన్యం కొనుగోళ్లు, పంట మార్పిడి వంటి అంశాలపైనా మాట్లాడిన రేవంత్ రెడ్డి తుమ్మిడిహట్టి సమస్యపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్?కి లేఖ రాసినట్లు తెలిపారు. రెండు రాష్ట్రాల సమస్యల పరిష్కారంలో ప్రధాని పెద్దమనసుతో వ్యవహరించాలని కోరినట్లు చెప్పారు. అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. పంట మార్పిడిపై రైతుల్లో అవగాహన కల్పిస్తామని, క్షేత్రస్థాయిలో విస్తృత చర్చలు నిర్వహిస్తామని అందరి అభిప్రాయాలతో ముందుకు వెళ్తామని సీఎం వెల్లడించారు.

## ముద్దలుగా అన్నం, రుచిలేని కూరలు, నీళ్ల సాంబారు




ఎంతోమంది పేదవాళ్లు పలు అనారోగ్య కారణాలతో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్తుంటారు. అక్కడ వారికి ఉచిత భోజనాన్ని అందిస్తుంటారు. ఇది వారికి భరోసానిస్తుంది. అక్కడ ఉండే రోగులకు, బాలింతలకు పోషకాలతో నిండిన ఆహారంతో పాటు గుడ్డు, పాలు ఇస్తుంటారు. ఇలా ప్రతిరోజూ అందించటం ఆ ఆసుపత్రి యాజమాన్య బాధ్యత. కానీ ప్రస్తుతం కొన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన భోజనం కరవైపోతుంది. రోగులకు ఇష్టమొచ్చినట్లు ఆహారాన్ని పెడుతున్నారు. మెనూను పాటించకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇదంతా దేవరకొండలోని ఏరియా ఆసుపత్రిలో కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తుంది.

**రుచిలేని వంటకాలు, ముద్దలుగా అన్నం**

ఆ ఆసుపత్రిలో ఏ అధికారి పర్యవేక్షణ లేకపోవటంతో అక్కడి గుత్తేదారులు ఆడిందే ఆట అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రతిరోజు రోగులకు, బాలింతలకు అందించే ఆహారం ముద్దలుగా అన్నం, రుచిలేని కూరలు, నీళ్ల సాంబారు, పల్చని పాలు, కరవైన గుడ్లు. ఇది అక్కడి మెనూ తీరు. నిజానికి ఏ ఆసుపత్రిలోనైనా ముందుగా సంబంధిత వైద్యుడు రుచి చూశాకే ఆ భోజనాన్ని రోగులకు అందిస్తారు. కానీ దీంట్లో అందుకు భిన్నంగా జరుగుతుంది. దీనివల్ల ఎప్పుడు ఏం అవుతుందోనని రోగులు కంగారుపడిపోతున్నారు.

అసలు మెనూ ఇది : ఈ దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో ప్రతిరోజూ చికిత్స కోసం 70 నుంచి 100 వరకు ఇన్‌పేషంట్లు అడ్మిట్ అవుతారు. వీరికి ఉదయం అల్పాహారం మెనూ ఇదే.

ఆదివారం-కిచిడి
సోమవారం-3 ఇడ్లీలు, సాంబార్
మంగళవారం-200 గ్రాముల ఉప్మా
బుధవారం-200 గ్రాముల అటుకులు
గురువారం-200 గ్రాముల సేమ్యా
శుక్రవారం 3 ఇడ్లీలు, సాంబార్
శనివారం 200 గ్రాముల ఉప్మా

ఇక మధ్యాహ్నం, రాత్రి వేళ భోజనం విషయానికొస్తే ప్రతిరోజూ 600 గ్రాముల అన్నం, కూరగాయల కూడిన కర్రి, పప్పుచారు, ఒక గుడ్డు, ఒక అరటిపండు, రాత్రివేళలో అయితే 600 గ్రాముల అన్నం, ఒక కూరగాయతో కూడిన కర్రీ, సాంబార్? అందించాలి.

**కానీ అమలయ్యే విధానం ఇది**

ఎప్పటికప్పుడు మెనూ ప్రకారం పెట్టాల్సిన ఆహార పదార్థాలను వారికి ఇష్టం వచ్చిన రీతిలో పెడుతున్నారని రోగులు వాపోతున్నారు. ఉదయం పెట్టే అల్పాహారంలో ఎక్కువగా కిచిడికి మాత్రమే ప్రాధాన్యమిస్తూ మిగతా వాటిని పెట్టడం మానేస్తున్నారు. అలాగే ఎప్పటి అన్నం అప్పుడు వేడివేడిగా పెట్టాలి. గుత్తేదారులు ఒక్కొసారి రాత్రి మిగిలిన అన్నాన్ని ఉదయం కిచిడి చేసి పెడుతున్నారని, మధ్యాహ్నం మిగిలిన అన్నాన్ని రాత్రికి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే దీని గురించి ప్రశ్నిస్తే పెట్టిందే తినాలంటూ నిర్వహకులు అంటున్నారని రోగులు అంటున్నారు.

**బాలింతల విషయంలో దురుసుగా**

ఏ ప్రభుత్వం ఆసుపత్రిలోనైనా నెలకు వందల్లో కాన్పులు జరుగుతుంటాయి. అలా వచ్చిన బాలింతలకు పెట్టే భోజనం విషయంలో మార్పులు ఉంటాయి. కానీ వాటిని పట్టించుకోట్లేదని బాలింత అయిన శ్రీలత అంటున్నారు. "బాలింతలు రాత్రివేళలో అన్నం తినకూడదనే నిబంధన ఉంది. ఉదయం పెట్టే టిఫిన్‌నే రాత్రికి ఇవ్వాలి. కానీ అలాంటివి ఏమి పాటించట్లేదు. దీనిపై అడిగితే దురుసుగా వ్యవహరిస్తున్నారు" అని బాధను వ్యక్తం చేశారు.

**నాణ్యమైన భోజనం అందిస్తాం**

ఈ విషయం బయటికి వచ్చిన వెంటనే ఆసుపత్రి సుపరింటెండెంట్ డాక్టర్ రవిప్రకాశ్ స్పందించారు. "రోగులకు నాణ్యమైన భోజనం సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. రోగుల నుంచి ఫిర్యాదులు వస్తే స్పందిస్తున్నాం. భోజనం వేడివేడిగా అందించేలా చూస్తున్నాం" అని తెలిపారు.

# తెలంగాణలో కొత్త వాహనాల జోరు

-మొదటిపేజీ తరువాయి

అధ్యయనం చేసింది.

**మధ్యస్థ జిల్లాల్లో స్థిరమైన వృద్ధి :**

నగరాలు, పట్టణాలున్న జిల్లాల్లో అధిక సంఖ్యలో కొత్త వాహనాలు కొనుగోలు చేస్తున్నారు. గ్రామీణ జిల్లాల్లో ఆ సంఖ్య కాస్త తక్కువగా ఉంది. ఐటీ సంస్థలు, వివిధ పరిశ్రమలున్న కారణంగా హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అధికంగా వాహన రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి.

సంగారెడ్డి జిల్లాలో 49,841, నల్గొండలో 38,543, నిజామాబాద్ 32,087, ఖమ్మం జిల్లాలో 31,195 వాహనాలు కొనుగోళ్లు నమోదయ్యాయి. పట్టణీకరణతో పాటు వాణిజ్య కార్యకలాపాలు పెరగడం కారణంగానే కొనుగోళ్లు స్థిరంగా పెరుగుతున్నాయని రవాణా శాఖ అధ్యయనం పేర్కొంది.


కరీంనగర్ (19,562) జిల్లా, మహబూబ్‌నగర్ (19,216) సమానంగా పోటీపడుతున్నాయి.

అతి తక్కువగా కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లు అడవుల జిల్లాలైన జయశంకర్ భూపాలపల్లి (6,534), ఆసిఫాబాద్ (7,136), ములుగు (4,639) ఆఖరి స్థానాల్లో ఉన్నాయి.

మొత్తం వాహన కొనుగోళ్లలో 70 శాతానికి పైగా ద్విచక్ర వాహనాలే ఉన్నాయి. కార్లు, ట్రాక్టర్లు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. తెలంగాణ ఆర్టీసీ వెయ్యికి పైగా కొత్త బస్సుల్ని రోడ్డెక్కించింది.

**2025-26లో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లు**

| | |
|---|---|
| ద్విచక్రవాహనాలు | 7,26,389 |
| మోటారు కార్లు | 1,62,105 |
| ట్రాక్టర్లు, ట్రాలర్లు | 54,831 |
| ఆటోరిక్షాలు | 47,821 |
| గూడ్స్ వాహనాలు | 39,801 |
| మోటార్ క్యాబ్‌లు | 19,835 |
| మ్యాక్సీ క్యాబ్‌లు | 4,478 |
| స్టేజ్ క్యారేజెస్(ఆర్టీసీ బస్సులు) | 1,052 |
| విద్యాసంస్థల బస్సులు | 883 |
| ఇతర వాహనాలు | 5,444 |



**వాహన రిజిస్ట్రేషన్లలో ఇబ్బందులపై దృష్టి**

కొత్త వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందుల పరిష్కారానికి రవాణా శాఖ దిద్దుబాటు చర్యలను ఇప్పటికే చేపట్టింది. ఇకపై వాహనాల రిజిస్ట్రేషన్? సంబంధిత దస్త్రాల సమర్పణను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో అమలు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. వాహనానికి తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసిన 7 రోజుల్లోగా డీలర్ పత్రాల్ని రవాణాశాఖకు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆలస్యం చేసినట్లయితే వాహన డీలర్ల లాగిన్‌ను సస్పెండ్ చేయాలని రవాణాశాఖ నిర్ణయించింది.

**కొత్త వాహనాల కొనుగోలుపై రహదారి భద్రత పన్ను**

నూతన వాహనాల కొనుగోలుపై రోడ్ సేఫ్టీ సెస్ చెల్లించాలనే నిబంధన మార్చి 1వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. మోటారు వాహనాల చట్టంలో పన్నుల విధింపుపై తెలంగాణ రాష్ట్రానికి ఉన్న అధికారాల్ని వినియోగిస్తూ ఈ మేరకు రవాణాశాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ప్రకారం నాన్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలపై రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు అదనంగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ద్విచక్ర వాహనాలు(బైక్?లు), కార్లతోపాటు ఇతర వ్యక్తిగత వాహనాలు, ప్రయాణికుల్ని తీసుకెళ్లే ఆటోలు ఈ విభాగం పరిధిలోకి రానున్నాయి. వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించే సమయంలో ఈ ట్యాక్స్?ను చెల్లించాల్సి ఉంటుంది. మూడు చక్రాల గూడ్స్ వాహనాలపై గతంలో క్వార్టర్లీ ట్యాక్స్ ఉండేది. తెలంగాణ రవాణాశాఖ దాన్ని లైఫ్‌ట్యాక్స్ పరిధిలోకి తీసుకువచ్చింది. రోడ్డు భద్రత చర్యలకు అవసరమయ్యే నిధుల సమీకరణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా అధికారులు చెబుతున్నారు. ఏటా సుమారు రూ.270 కోట్ల ఆదాయం సమకూరనుందని అంచనా వేస్తున్నారు. వ్యవసాయ ప్రయోజనాలకు ఉపయోగించే ట్రాక్టర్లు, ట్రైలర్లకు ఈ రోడ్ సేఫ్టీ పన్ను నుంచి మినహాయింపు ఉంది.

కార్లు తేలికపాటి వాహనాల విభాగం పరిధిలోకి వస్తాయి.

ఇతర వాహనాల పరిధిలోకి 4 నుంచి 7 సీట్ల సామర్థ్యం ఉన్న ప్రయాణికుల ఆటోలు వస్తాయి

## సంపాదకీయం

# నియోజకవర్గాల పెంపు ఎవరికి లాభం.. ఎవరికి నష్టం

ఉమ్మడి ఏపీలో 2014 వరకు 294 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 42 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి 175 స్థానాలు.. తెలంగాణకు 119 స్థానాలు వెళ్లాయి. అదే సమయంలో లోక్ సభ స్థానాల అంశాన్నే తీసుకుంటే.. ఏపీకి 25 స్థానాలు.. తెలంగాణకు 17 స్థానాలు కేటాయించారు. విభజన చట్టంలో రెండు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచుతామని చెప్పారు. ఈ లెక్కన ఏపీ అసెంబ్లీలో ఉన్న 175 స్థానాలకు 225 స్థానాలు పెరగాలి. తెలంగాణలో.. ప్రస్తుతం 119 అసెంబ్లీ స్థానాలు 150కు పెరుగుతాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభాలో ఏపీ రాష్ట్ర వాటా 4.08 శాతం. ఆ నిష్పత్తి ప్రకారం ఏపీకి వచ్చే లోక్ సభ స్థానాలు 33 మాత్రమే.తెలుగు రాష్ట్రాల్లో పెరిగే సీట్లు ఎక్కడ పెరుగుతాయి..? తగ్గే సీట్లు ఎక్కడ తగ్గుతాయనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం.. జనాభా ఎక్కువగా ఉన్న పెద్ద నగరాల్లో సీట్లు పెరిగి.. గ్రామీణ ప్రాంతాల్లో తగ్గొచ్చనేది అంచనా. అలా జరిగితే.. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి చుట్టుపక్కలే ఎక్కువ సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఎందుకంటే తెలంగాణ జనాభా 3.60 కోట్లు కాగా.. జీహెచ్ఎంసీ జనాభానే కోటి పైగా ఉంది. కాబట్టి ఇక్కడ సీట్లు పెంచక తప్పదు. గతంలో పునర్విభజన జరిగినప్పుడు కూడా హైదరాబాద్‌లో సీట్లు పెరిగిన సంగతిని సీనియర్లు గుర్తుచేసుకుంటున్నారు..ఏతావాతా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నగర ప్రాంతాల్లో సీట్లు పెరిగి.. గ్రామీణ ప్రాంతాల్లో సీట్లు తగ్గుతాయనేది ప్రముఖంగా వినిపిస్తున్న మాట. అలా జరిగితే అర్బన్ ప్రాంతాల్లో పట్టున్న పార్టీలకు, నేతలకు అడ్వాంటేజ్ ఉంటుందనే వాదన వినిపిస్తోంది. తద్వారా గ్రామీణ ఓటర్ల కంటే అర్బన్ ఓటర్లను ఆకట్టుకోవటానికి పార్టీలు, నేతలు ఎక్కువ ప్రయత్నాలు చేస్తారనడంలో సందేహం అక్కర్లేదనే అభిప్రాయాలు వస్తున్నాయి. ఈ పరిణామాల్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో పార్టీలన్నీ తమ బలాబలాలు, ట్రాక్ రికార్డ్, ఓట్ల శాతం, పట్టున్న ప్రాంతాల లెక్కలు తీసే పనిలో పడ్డాయి. దాన్ని బట్టి భవిష్యత్ రాజకీయ వ్యూహం ఖరారు చేసుకునే పనిలో పడొచ్చని నేతలు భావిస్తున్నారు. పార్టీలకు మాత్రం స్వతహాగా మహిళల్లో అనుకూలత లేదు. కొన్నింటికైతే తమ తప్పు లేకుండానే ప్రత్యర్థుల చాతుర్యం కారణంగా మహిళా వ్యతిరేకులనే ముద్ర పడిపోయింది. ఇప్పటికిప్పుడు ఆ ముద్ర చెరిపేసుకోవడం కుదురుతుందా అనేది కొత్త టెన్షన్. ప్రస్తుతం మహిళా రిజర్వేషన్లు అమలు కాకుండానే.. ఎన్నికల్లో గెలుపోటములకు మహిళా ఓట్లే కీలకంగా మారుతున్నాయి. ఇటీవలే జరిగిన బీహార్ ఎన్నికల్లో నారీశక్తి ఘనంగా పనిచేసింది. 2029 ఎన్నికల నాటికి ఈ సంఖ్య కనీసం 9కి చేరనుంది. గత ఎన్నికల్లో ప్రధాన పార్టీలు మహిళలకు తక్కువ టికెట్లు కేటాయించినప్పటికీ.. భవిష్యత్తులో ప్రతి పార్టీ కచ్చితంగా 9 మంది మహిళా అభ్యర్థులను బరిలోకి దించాల్సి ఉంటుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఖమ్మం, కరీంనగర్ వంటి జిల్లాల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ఈ మార్పులు మహిళల గొంతు పార్లమెంటులో మరింత బలంగా వినిపించడానికి దోహదపడతాయని అంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దుల ఆధారంగా లోక్‌సభ స్థానాలను పునర్విభజించాలన్న నిబంధన పెట్టారు. ఈ లెక్కన ముందు అసెంబ్లీ నియోజకవర్గాలను ఏర్పాటు చేస్తారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా చేస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 27,41,239 మంది జనాభా ఉన్నారు. ప్రాథమికంగా అందుతున్న సమాచారం, జరుగుతున్న ప్రచారం మేరకు ప్రతి 2లక్షల జనాభాకు ఒక సీటు పెరిగే అవకాశం ఉంది. ఇక లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26 లేదా 27 అయ్యే అవకాశాలున్నాయి. జనాభా లెక్కల ఆధారంగా ఏర్పాటు చేస్తే అత్యధిక జనాభా ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఎక్కువ ఎంపీ సీట్లు పెరుగుతాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం 10 అసెంబ్లీ స్థానాలు, పునర్విభజన అనంతరం 14 లేదా 15 అయ్యే అకాశాలున్నాయి. వీటిలో 33 శాతం కనిష్ఠంగా 4 నుంచి గరిష్ఠంగా 5 స్థానాలు మహిళలకు కేటాయిస్తారు. ఎస్సీ, ఎస్టీ స్థానాలను కలుపుకొనే మహిళల రిజర్వేషన్ కల్పిస్తారు. అంటే రిజర్వేషన్ పురుషులు, మహిళలు అని మారుతూ ఉంటుంది. దీంతో రాజకీయంగా కొత్త వారికి అవకాశాలు వస్తాయి. పురుషులతోపాటు మహిళలు అవకాశాలు అందిపుచ్చుకొనే వీలు ఉంటుంది. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వచ్చే ఎన్నికల నాటికి అధికారాన్ని అందుకోవాలని తెగతాపత్రయపడుతోంది. ఇలాంటి సమయంలో నియోజకవర్గాల పునర్విభజనను అనుకూలంగా మార్చుకోవాలని కాంగ్రెస్, బీజేపీ పోటాపోటీగా వ్యవహరించే పరిస్థితి కనిపిస్తోందని అంటున్నారు. కానీ రాష్ట్రంలో తమకు ఉన్న సంస్థాగత బలం.. ఉపయోగపడుతుందనేది బీఆర్ఎస్ లెక్కగా ఉంది. తెలంగాణలో ప్రస్తుతం 17 పార్లమెంటు నియోజకవర్గాలు ఉండగా, కాంగ్రెస్, బీజేపీ 2024 ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు చొప్పున గెలుచుకున్నాయి. 1971 జనాభా లెక్కల ప్రకారం 1972లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. ఆ తర్వాత? నియోజకవర్గాల సంఖ్య పెరగలేదు. కానీ? కొన్ని పరిధులు, పేర్ల మార్పుతో 2009లో ఎన్నికలు జరిగాయి. జనాభా గణన అనంతరం విధిగా జరిగే నియోజక వర్గాల పునర్విభజన ఒక వ్యక్తి, ఒక ఓటు, ఒకే విలువ అన్న సూత్రం ప్రాతిపదికన జరగాలని రాజ్యాంగ నిబంధన పేర్కొంది. కానీ ఇప్పుడు కేంద్రం మాత్రం 2011లో చేసిన జనగణన ఆధారంగా డీలిమిటేషన్‌కు రెడీ అయింది. లోక్‌సభకు ఎన్నికయ్యే ప్రతి సభ్యుడు ప్రాతినిధ్యం వహించే ఓటర్ల సంఖ్య సమానంగా ఉండి తీరాలని ..ఒక వ్యక్తి, ఒక ఓటు, ఒకే విలువ అనే ప్రజాస్వామిక సూత్రం నిర్దేశిస్తుంది. ఈ సూత్రం ఉల్లంఘనకు గురైతే పెద్ద నియోజకవర్గాలలోని ఓటు విలువ చిన్న నియోజకవర్గాలలోని ఓటు విలువ కంటే తక్కువగా ఉంటుంది. ఈ సూత్రాన్ని ఏ మేరకు ఫాలో అవుతారనేది చూడాల్సి ఉంది. ప్రస్తుతానికి 50 శాతం సీట్ల పెంపు అని చెబుతున్నా.. సమాన ఓటు విలువ విషయంలో తేడాలొస్తాయేమోననే సందేహాలు లేకపోలేదు. జనాభాకు, లోక్‌సభ సభ్యుల సంఖ్యకు గల నిష్పత్తి సాధ్యమైనంతవరకు అన్ని రాష్ట్రాలకు ఒకేవిధంగా ఉండాలి. ఏతావాతా ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగకుండా.. ప్రజా ప్రాతినిధ్యానికి ఇబ్బంది లేకుండా డీలిమిటేషన్ చేయాలనేదే రాజ్యాంగం సూత్రీకరణ. దేశంలో గతంలో జరిగిన పునర్వి?భజన ప్రక్రియలు కూడా ఇదే విషయం చెబుతున్నాయి. మరి ఇప్పుడు జరిగే డీలిమిటేషన్ ఎలా జరుగుతుందోనని ఏపీతో పాటు అన్ని రాష్ట్రాలూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

# మోదీ మాస్టర్ స్ట్రోక్...

ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని రాజకీయ పార్టీలు భావిస్తుంటాయి. అయితే, ప్రజలు మాత్రం ఎన్నికలు ఏవైనా రాజకీయ పార్టీలకు తమదైన రీతిలో సంకేతాలు, సందేశాలు పంపుతుంటారు. మన దేశంలో ప్రతి ఎన్నిక సందర్భంగా జరుగుతున్నది ఇదే! సోషల్ మీడియా ప్రవేశంతో అప్పుడప్పుడూ ప్రజలు విష ప్రచారం ప్రభావానికి గురవుతున్నప్పటికీ ఆ వెంటనే మేల్కొని రాజకీయ పార్టీలను ఎక్కడ పెట్టాలో అక్కడే పెడుతున్నారు. తాజాగా జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం ఎన్నికల్లో కూడా ప్రజలు తమదైన శైలిలో రాజకీయ పార్టీలకు సంకేతాలతో పాటు సందేశాలు, హెచ్చరికలూ పంపారు. అధికారంలో ఉన్నవారు మోసాలకు పాల్పడటం వల్ల గెలిచారని ఓడిపోయిన పార్టీలు గగ్గోలు పెడుతున్నాయి కానీ ప్రజల మనసులో ఏముందో అర్థం చేసుకొనే ప్రయత్నం చేయడంలేదు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికలే ఇందుకు ఉదాహరణ. అక్కడ అధికారంలో ఉన్నవారు ఓడిపోయారు. తరాలు మారుతున్నాయి. ప్రజల ఆలోచనలూ మారుతున్నాయని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా ప్రతిపక్షాలు గుర్తించడం లేదు. పశ్చిమ బెంగాల్ ఒకప్పుడు కమ్యూనిస్టు పార్టీలకు కంచుకోటగా ఉండింది. నాలుగు దశాబ్దాలపాటు రాష్ట్రాన్ని ఏకఛత్రాధిపత్యంగా పాలించాయి. ఇప్పుడు అవే కమ్యూనిస్టు పార్టీలు పశ్చిమ బెంగాల్లో సోదిలో లేకుండా పోయాయి. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీతో విభేదించి తృణ మూల్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన మమతా బెనర్జీ పదిహేనే ళ్లపాటు పాలించి తాజా ఎన్నికల్లో ఓడిపోయారు. మూడు పర్యాయాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ పట్ల ముఖం మొత్తని ప్రజలు ఇతర రాజకీయ పార్టీల పట్ల వ్యతిరేకత ఎందుకు ఏర్పరచుకుంటున్నారు అన్న ప్రశ్నకు ప్రతిపక్షాలు, ముఖ్యంగా 'ఇండియా' కూటమి పార్టీలు సమాధానం అన్వేషించుకోవాలి. పొరుగున ఉన్న ఒడిశాలో ఐదు పర్యాయాలు అధికారంలో ఉండిన బిజూ జనతాదళ్‌ను మట్టి కరిపించి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడే మమతా బెనర్జీ మేల్కొని ఉండాల్సింది. అలా చేయకుండా అధికారంలో ఉన్నప్పుడు లెక్కలేనితనంతో వ్యవహరించడంతోపాటు రాజకీయ ప్రత్యర్థి బీజేపీ ఎత్తుగ డలను అర్థం చేసుకోకుండా ఓటమిని కొనితెచ్చుకున్నారు.

### భయానక బెంగాల్...

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాల నేతృత్వంలో బీజేపీ వరుస విజయాలు ఎలా సాధించగలుగుతోంది? ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ కానీ, ఆ పార్టీతో జతకట్టే ఇతర పార్టీలుగానీ ఎన్నికల్లో పరాజయాలను ఎందుకు మూటగట్టుకుంటున్నాయి? అన్న ప్రశ్నలకు సమాధానం తెలుసుకొనే ప్రయత్నం చేద్దాం. మోదీ--షా ద్వయం దేశంలో మరో రాజకీయ పార్టీని బతకనివ్వరా! వ్యవస్థలను చెరబట్టి అధికారంలో కొనసాగుతారా? అని ఆక్రోశం వెళ్లగక్కుతున్న పార్టీలు అలా ఎందుకు జరుగుతోందో తెలుసుకొనే ప్రయత్నం చేయడం లేదు. పశ్చిమ బెంగాల్లో కమ్యూనిస్టుల పాలన సాగినప్పుడు భయానక వాతావరణం ఉండింది. ఎదిరించిన ఎందరో హత్యలకు గురయ్యారు. శాంతిభద్రతలు అడుగంటాయి. అభివృద్ధి మృగ్యమైంది. దీంతో బిక్కు బిక్కుమంటూ గడిపిన ప్రజలు మమతా బెనర్జీ రూపంలో ప్రత్యామ్నాయం కనిపించగానే ఆదరించి అందలం ఎక్కించారు. వామపక్షాల నుంచి అధికారం కైవసం చేసుకున్న మమతా బెనర్జీ కూడా క్రామేడ్ల బాటలోనే నడిచారు. తృణ మూల్ కాంగ్రెస్ మూకలు రెచ్చిపోయాయి. ప్రజల హక్కులను హరించారు. అత్యాచారాలు, హత్యాకాండ నిత్యకృత్యమయ్యా యి. ఒక వర్గం ప్రజలను అతిగా సంతృప్తిపరిచేందుకు మరో వర్గం ప్రజలను నిర్లక్ష్యం చేశారు. అత్యాచారానికి గురైన ఒక మహిళ తనకు న్యాయం జరిగే వరకు, అంటే మమతా బెనర్జీ అధికారం కోల్పోయే వరకు కాళ్లకు చెప్పులు ధరించనని శపథం చేశారు. అత్యాచారానికి గురవడంతోపాటు హత్యకు గురైన ఒక వైద్య విద్యార్థిని తల్లి ఆవేదన కూడా ఇదే విధంగా ఉండింది. ఈ ఇద్దరు మహిళలకు తాజా ఎన్నికల్లో బీజేపీ టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలుగా గెలిపించుకుంది. పశ్చిమ బెంగాల్ ప్రజల వెతలను గుర్తించిన బీజేపీ అగ్ర నాయకత్వం ఆ రాష్ట్రంపై దృష్టిని కేంద్రీకరించింది. తక్షణ ఫలితాలు ఆశించకుండా పదిహేనేళ్ల పాటు నిరీక్షించి మరీ ఆ రాష్ట్రాన్ని జయించింది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వారిని మమతా బెనర్జీ నెత్తిన పెట్టుకుంటున్నారని ప్రచారం చేస్తూ స్థానిక ముస్లింలలో కూడా చీలిక తీసుకురావడంలో బీజేపీ విజయం సాధించింది. అసోంలో కూడా ఆ పార్టీ ఇదే ఫార్ములాతో స్థానిక ముస్లింలలో కొందరిని తన వైపునకు తిప్పుకొంది.

### శ్వాస... ధ్యాస... రాజకీయమే!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా మాత్రమే ఎన్నికల్లో అత్యధిక విజయాలు ఎందుకు నమోదు చేయగలుగుతున్నారు? పన్నెండేళ్లుగా అధికారానికి దూరమైన కాంగ్రెస్ పార్టీ ఎందుకు పుంజుకోలేకపోతున్నది? అన్న ప్రశ్నలకు సమాధానం లేకపోలేదు. 'పార్టీ కోసం నేనేం చేయాలి?' అని బీజేపీ నాయకులు ఆలోచిస్తారు. 'పార్టీ నాకోసం ఏం చేసింది?' అని కాంగ్రెస్ నాయకులు ఆలోచిస్తారు. రెండు పార్టీల మధ్య ఇంత మౌలికమైన తేడా ఉన్నప్పుడు ఫలితాలు ఇలాగే ఉంటాయి. ఇక మోదీ -- అమిత్ షాల విషయానికి వద్దాం. వారిరువురికీ రాజకీయం తప్ప మరో ధ్యాస ఉండదు. ప్రధాని మోదీ దినచర్య ఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు. పగలంతా ఏం చేస్తారో కూడా తెలియదు. అధికారిక కార్యక్రమాలు, సమీక్షలలో పాల్గొన్న దాఖలాలు కనిపించవు. పాలనా వ్యవహారాలను నమ్మకస్తులైన అధికారులకు అప్పగించి కేవలం మార్గదర్శనం చేస్తారట! తన సమయంలో అధిక భాగాన్ని రాజకీయ వ్యూహ రచనకే ఆయన కేటాయిస్తారని చెబుతారు. రెండేళ్ల తర్వాత జరిగే ఎన్నికలపై ఆయన ఇప్పటి నుంచే దృష్టి పెడతారు. ప్రతి సందర్భాన్నీ ఆ దృష్టితోనే చూస్తారు. ఆలోచనలు మోదీవి కాగా, వాటిని అమలు చేసే బాధ్యత అమిత్ షా తీసుకుంటారు. అసోం, పశ్చిమ బెంగాల్లో పాగా వేయాలనే లక్ష్యంతో అక్కడ ప్రత్యర్థి పార్టీలలో బలమైన నాయకులను గుర్తించి, వారిని బీజేపీలోకి ఆహ్వానించి అవసరమైన అండదండలు అందించారు. అసోంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన హిమంత బిశ్వశర్మను పార్టీలోకి తీసుకొని ముఖ్యమంత్రిని చేశారు. కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకత్వం లేకుండా చేశారు. పశ్చిమ బెంగాల్లో కూడా మమతా బెనర్జీ వ్యవహార శైలి పట్ల అసంతృప్తితో ఉన్న సువేందు అధికారికి గేలం వేశారు. ఆయనను పార్టీలోకి తీసుకొని మమతా బెనర్జీపై యుద్ధం ప్రకటించారు. ఒకప్పటి కమ్యూనిస్టుల కోట అయిన పశ్చిమ బెంగాల్లో బీజేపీ అధికారంలోకి రాగలదని ఎవరైనా ఊహించారా? తాజా ఎన్నికల్లో మూడింట రెండు వంతుల మెజారిటీతో బీజేపీ అధికారం చేజిక్కించుకుంది. సువేందు అధికారిని ముఖ్యమంత్రిని చేశారు. ముల్లును ముల్లుతోనే తీయడం అంటే ఇదే కదా! ఓట్ల చోరీకి పాల్పడటం ద్వారా గెలిచారన్న మమతా బెనర్జీ వంటి వారి ఆరోపణలు తర్కానికి నిలబడటం లేదు. పోలింగ్ సందర్భంగా తమ ఓట్లు గల్లంతయ్యాయని ఎన్నికలు జరిగిన రాష్ట్రాలలో ప్రజలెవరూ గొడవలకు దిగకపోవడమే ఇందుకు నిదర్శనం.

యుద్ధానికి దిగేవారు ప్రత్యర్థుల బలాలు, బలహీనతల గురించి ముందుగా తెలుసుకోవాలి. ఈ విషయంలో ప్రధాని మోదీని మించిన వారు వర్తమాన రాజకీయాలలో మరొకరు కనిపించరు. ప్రత్యర్థి బలాలు, బలహీనతలతోపాటు ప్రజల సైకాలజీ అధ్యయనం చేసి తదనుగుణంగా వ్యూహ రచన చేయడంలో నరేంద్ర మోదీ దిట్ట. ఎన్నికలకు ముందు రచించే వ్యూహాలే కాదు, ఫలితాల తర్వాత వ్యూహాలు రచించడంలోనూ మోదీకి మోదీయే సాటి. ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారోత్సవ సభలో బెంగాలీ ప్రజలకు ప్రధాని మోదీ చేసిన సాష్టాంగ ప్రణామం ఆ కోవలోదే. రాజకీయాల్లో అదో మాస్టర్ స్ట్రోక్ అనే చెప్పాలి. మరో ఎన్నిక దాకా బెంగాలీ ప్రజల చూపు బీజేపీ వైపే ఉండేలా కట్టిపడేసే తారక మంత్రం. ఈ దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ సెక్యులరిజం పేరిట ముస్లింలను ఓటు బ్యాంకుగా మార్చుకునేందుకు అతిగా వ్యవహరించిం దన్న భావన దేశంలోని మెజారిటీ వర్గం ప్రజల్లో ఎప్పటి నుంచో ఉంది. మెజారిటీ ప్రజల మనోభావాలను గుర్తించిన ప్రధాని మోదీ తన రాజకీయాన్నీ అక్కడి నుంచే ప్రారంభించారు. గుజరాత్‌లో గోధ్రా సంఘటన జరిగిన తర్వాత ముస్లింలు ఊచకోతకు గురయ్యారు. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న మోదీ ఆశీస్సులతోనే నాటి మారణ హోమం జరిగిందని ప్రచారమైంది. అమెరికా వంటి దేశాలు మోదీకి వీసా కూడా నిరాకరించాయి. అయినా కూడా మోదీ వెనుకంజ వేయలేదు. ఫలితంగా ఇప్పుడు గుజరాత్‌లో బీజేపీ వరుస విజయాలు సొంతం చేసుకుంటోంది. మోదీ అధికారంలోకి రాకముందు గుజరాత్‌లో తరచుగా మత కలహాలు జరిగేవి. ఇప్పుడు మచ్చుకు కూడా కనిపించడం లేదు. గుజరాత్ ప్రజల మనసుల్లో ఏం ఉండిందో మిగతా రాష్ట్రాల ప్రజల మనసుల్లో కూడా అదే ఉంటుందని భావించిన నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యాక గుజరాత్ ఫార్ములానే మిగతా రాష్ట్రాల్లోనూ అమలుచేసి విజయాలు అందుకుంటున్నారు. విశేషం ఏమిటంటే, బీజేపీకి మతతత్వ పార్టీ అన్న ముద్ర ఉన్నప్పటికీ ఆ పార్టీ ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో మత కలహాలు జరగకపోవడంతో ముస్లింలు కూడా ప్రశాంతంగా జీవించగలుగుతున్నారు. అలా కాకుండా గతంలోవలె మత కలహాలు జరుగుతూనే ఉంటే బీజేపీ పట్ల కూడా ప్రజలకు ముఖం మొత్తి ఉండేది. అవినీతి, కుటుంబ పాలన కూడా బీజేపీ అధికారంలో ఉన్న చోట కనిపించవు. బీజేపీ ఏలుబడి ఉన్న రాష్ట్రాలలో అసలు అవినీతి లేదా? అంటే లేదు అని చెప్పుకోకూడదు. కాకపోతే హద్దుల్లేని అవినీతి ఉండదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌తో పాటు ఆ పార్టీతో కలిసి నడుస్తున్న పార్టీలు ఆత్మ పరిశీలన చేసుకోకుండా... ఆత్మస్తుతి, పరనిందలతో కాలక్షేపం చేస్తున్నాయి. దీంతో మెజారిటీ ఓటర్లకు ఏకైక ప్రతినిధిగా బీజేపీ ఆవిర్భవించింది. మైనారిటీ వర్గాల ఓట్ల కోసం మిగతా పార్టీలు కొట్టుకుంటున్నాయి. ఈ కారణంగానే బీజేపీ వరుస విజయాలు అందుకోగలుగుతోంది. ప్రధాని మోదీలాగా రాజకీయాలను సూక్ష్మ స్థాయిలో పరిశీలిస్తూ పూర్తి సమయం అందుకోసమే కేటాయించే నాయకులు కాంగ్రెస్‌లోగానీ, ఇతర పార్టీలలోగానీ కనిపించడం లేదు.

### ప్రతి అడుగూ వ్యూహాత్మకమే!

తమిళనాడు ఎన్నికలను మాత్రమే కాదు--శ్రీలంకతో సత్సంబంధాలను పెంపొందించుకోవడానికి వీలుగా ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని మోదీ ఎంపిక చేశారు. హిందీలో ఒక ముక్క కూడా మాట్లాడలేని రాధాకృష్ణన్‌ను ఈ పదవికి ఎంపిక చేస్తున్నట్టు మోదీ ప్రకటించినప్పుడు పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు ఆశ్చర్యపోయారు. ఇలాంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయి. గుజరాత్‌లో సోమనాథ్ దేవాలయం జీర్ణోద్ధరణ జరిగి 75 సంవత్సరాలైన సందర్భంగా ప్రధాని మోదీ చేస్తున్న ప్రచారాన్ని ఆషామాషీగా తీసుకోకూడదు. మెజారిటీ ప్రజలను మరింత సంఘటిత పరిచేందుకు ఆయన ఈ సందర్భాన్ని వాడుకుంటున్నారు. ఈ దేశంలో ఎన్నో దేవాలయాలను జీర్ణోద్ధరణ చేశారు. కానీ, సోమనాథ్ దేవాలయం విషయంలోనే ఎందుకింత ప్రచారం చేస్తున్నారంటే కారణం ఉంది. ఈ దేవాలయానికి ఎంతో ప్రాశస్త్యం ఉండటమే కాదు-- దాన్ని ధ్వంసం చేయడానికి గతంలో ఎంతో మంది ప్రయత్నించి విఫలం చెందారు. ఈ నేపథ్యంలోనే గతంలో ఏం జరిగిందో ప్రజలకు తాజాగా తెలియజెప్పే ప్రయత్నం చేయడం ద్వారా మెజారిటీ ప్రజల మనసు గెలవాలని ప్రధాని మోదీ చూస్తున్నారు. ఆయన నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో, వేసే ప్రతి అడుగులో రాజకీయం ఉంటుంది. కాంగ్రెస్‌తో సహా మిగతా ప్రతిపక్షాలు ఈ విషయాన్ని గుర్తించకుండా మతతత్వ పార్టీ అని బీజేపీని నిందించుకుం టూ పోవడం వల్ల ఫలితం ఉండదు. పుదుచ్చేరిలో ముఖ్యమంత్రి రంగస్వామిని అక్కడి ప్రజలు వరుసగా ఎందుకు ఆదరిస్తున్నారు? మమతా బెనర్జీని ఎందుకు తిరస్కరించారు? అని ప్రతిపక్షాలు ప్రశ్నించుకుని సమాధానం కోసం ప్రయత్నిస్తే శాపనార్థాలు పెట్టే ప్రయాస తప్పుతుంది.

### తమిళనాట విలక్షణ తీర్పు..

తాజా ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్ ప్రజలు అరాచక పాలనకు వ్యతిరేకంగా బలమైన సందేశాన్ని పంపగా, తమిళనాడు ప్రజలు విలక్షణమైన సందేశం ఇచ్చారు. అడ్డగోలు సంక్షేమ పథకాలు, ఎన్నికల్లో డబ్బు పంచడం వంటివి తమను ఏమాత్రం ప్రభావితం చేయవని తమిళ ప్రజలు రుజువు చేశారు. తమిళనాడు అంటేనే ద్రవిడ ఉద్యమం గుర్తుకొస్తుంది. జాతీయ గీతంలో ద్రవిడ, ఉత్కళ, వంగ అని ఉందే కానీ తమిళ, తెలుగు, కన్నడ, మలయాళం అని ఉండదు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే ద్రవిడనాడు అస్తిత్వం బలంగా ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తమిళనాడు కొంతకాలం పాటు కాంగ్రెస్ ఏలుబడిలో ఉన్నప్పటికీ ఆ తర్వాత ద్రవిడ ఉద్యమం బలపడి డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలు ఆవిర్భవించి జాతీయ పార్టీలకు తావు లేకుండా చేశాయి. ఈ రెండు పార్టీలకు కాంగ్రెస్--బీజేపీ వంటి జాతీయ పార్టీలు తోక పార్టీలుగా మారాయి. ఆరు దశాబ్దాలకు పైగా డీఎంకే, ఏఐఏడీఎంకేలే అధికారంలో ఉన్నాయి. దీంతో తమిళనాడు తమ సొంతం అని, మరో పార్టీకిగానీ నాయకుడికిగానీ ఇక్కడ తావు లేదని ఆ రెండు పార్టీలూ భావిస్తూ వచ్చాయి. తరాలు మారాయి. ద్రవిడ ఉద్యమంతో నేటి తరానికి బంధం తెగిపోయిందని గుర్తించలేక పోయారు. జాతీయ స్థాయిలో నేటి తరానికి కాంగ్రెస్ దూరమైనట్లే ద్రవిడ పార్టీలు కూడా తమిళనాడులో నేటి తరానికి దూరమయ్యాయి. ఫలితమే సినీ నటుడైన జోసెఫ్ విజయ్ టీవీకే పార్టీని ఏర్పాటుచేసి తాజా ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించారు. యువతరం మొత్తం టీవీకేకు జై కొట్టింది. కేవలం సినిమా గ్లామర్ మాత్రమే వారిని ఆకర్షించిందని భావిస్తే పొరపాటు. మార్పు కోసం విజయ్‌ను యువత ఆదరించింది. ద్రవిడ పార్టీల పట్ల వారికి ముఖం మొత్తి ఉంటుంది. యువతకు తాము దూరమవుతున్న వాస్తవాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించనట్టుగానే ద్రవిడ పార్టీలు కూడా గుర్తించలేకపోయాయి. తమ రెండు పార్టీలూ బలంగా ఉన్నందున కొత్తగా ఏ పార్టీ వచ్చినా, ఏ నాయకుడొచ్చినా చోటుండదని భావించాయి. తాజా ఎన్నికలతో అందరి అంచనాలూ తలకిందులయ్యాయి. పెద్దగా హడావిడి లేకుండానే జోసెఫ్ విజయ్ ఏర్పాటుచేసిన టీవీకే 108 స్థానాలు గెలుచుకొని అతి పెద్ద పార్టీగా అవతరించింది. టీవీకే సంచలనాలు నమోదు చేయబోతున్నదని ఎన్నికలకు ముందే తెలిసిపోయింది. ప్రజలు మార్పు కోరుకుంటే అభ్యర్థుల చరిత్ర, డబ్బు చూడరని... ఎన్నికల వాగ్దానాలను కూడా పట్టించుకోరని టీవీకే విజయం రుజువు చేసింది. ప్రధాన ద్రవిడ పార్టీలకు మించి విజయ్ కూడా సంక్షేమ పథకాలు ప్రకటించినప్పటికీ ప్రజలకు వాటి గురించి తెలియదంటే అతిశయోక్తి కాదు. విజయ్ అధికారంలోకి వస్తే ఏమిస్తారు? అని చూడకుండా మార్పు వస్తే చాలు అని భావించిన వారు ఆయనకు ఓటు వేశారు. సంప్రదాయ పార్టీలవలె విజయ్ పార్టీ అభ్యర్థులు ఎన్నికల్లో డబ్బు పంచలేదు. చాలా నియోజకవర్గాలలో అభ్యర్థులు ఎవరో కూడా ప్రజలకు తెలియదు. కేవలం విజయ్‌ను చూసి ఓటు వేశారు. సినీ నటుడు అన్న మోజుతోనే ఓటు వేయడం మంచిదా? కాదా? అన్నది పక్కన పెడితే సంక్షేమం పేరిట అడ్డగోలు హామీలకు, డబ్బుకు ప్రభావితం కాకపోవడం శుభ పరిణామం. ఈ మార్పు దేశవ్యాప్తంగా అన్ని ఎన్నికల్లోనూ కనిపిస్తే ఎంత బాగుంటుందో కదా!

### హుందాగా స్టాలిన్...

ప్రజలు ప్రలోభాలకు లోను కాకుండా ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ ఎన్నికల తర్వాతే అసలైన రాజకీయం మొదలైంది. యథావిధిగా బీజేపీ తెర వెనుక నుంచి పావులు కదిపింది. ఎన్నికలకు ముందు తమతో చేతులు కలపడానికి నిరాకరించిన విజయ్‌ను అడ్డుకొనే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టింది. ప్రముఖ నటుడు రజనీకాంత్‌ను తమిళనాడు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి స్టాలిన్ వద్దకు రాయబారిగా పంపారు. రెండు ద్రవిడ పార్టీలూ చేతులు కలపాలని రజనీ ద్వారా సూచించారు. ఈ ఎన్నికల్లో కొళత్తూరు నియోజకవర్గంలో స్వయంగా ఓడిపోయి మానసికంగా కుంగిపోయిన స్టాలిన్ ఈ ప్రతిపాదనను తిరస్కరించారు. అన్నాడీఎంకేతో దశాబ్దాలుగా ఉన్న వైరాన్ని మరచిపోయి చేతులు కలపలేనని తన వద్దకు రాజీ ప్రతిపాదన తెచ్చిన వారితో ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో తనతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసిన మిత్ర పక్షాలను పిలిచి విజయ్‌కు మద్దతు ఇచ్చే విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా తనకు అభ్యంతరం ఉండదని స్పష్టం చేశారు. ఫలితంగానే టీవీకేకు బయటి నుంచి మద్దతు ఇవ్వడానికి నలుగురు సభ్యులున్న కమ్యూనిస్టు పార్టీలు నిర్ణయించాయి. ఇక్కడి వరకు స్టాలిన్ హుందాగా వ్యవహరించారు. అయితే, ఐదు దశాబ్దాలుగా డీఎంకేతో కలసి నడిచిన కాంగ్రెస్ పార్టీ మాత్రం టీవీకేకు మద్దతు ప్రకటించడంలో హడావిడి ప్రదర్శించింది. డీఎంకే అధినేత స్టాలిన్‌కు మాట మాత్రం చెప్పకుండా విజయ్ పార్టీకి మద్దతు ప్రకటించింది. దీంతో ఆగ్రహానికి గురైన స్టాలిన్ ఇకపై తాము ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉండబోమని ప్రకటించారు. మిత్ర పక్షాలకు బీజేపీ ద్రోహం చేస్తోందని విమర్శిస్తూ వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా ఇప్పుడు అదే పని చేసిందన్న విమర్శలను ఎదుర్కొంటోంది. పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ ఓడిపోవడంతో ఆ రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకోవడాన్ని తప్పు పట్టిన రాహుల్ గాంధీ... తమిళనాడులో తమ పార్టీ స్టాలిన్‌కు దూరం కావడాన్ని ఎలా అనుమతించారో తెలియదు. ఏదేమైనా కాంగ్రెస్--డీఎంకే మధ్య ఏర్పడిన వైరం జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపబోతున్నది. తమిళనాడు చరిత్రలో తొలిసారిగా హంగ్ ఏర్పడింది. మామూలుగా చూస్తే అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించిన టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిం చవచ్చు. సభలో మెజారిటీ నిరూపించుకోలేకపోతే ప్రభుత్వం అప్పుడే పతనమవుతుంది. అయితే, మెజారిటీ సభ్యుల మద్దతు ఉందని ముందే రుజువు చేసుకోవాలని కోరడం వల్ల విజయ్ పట్ల ప్రజల్లో సానుభూతి ఏర్పడింది.

# 27ఏళ్ల తరువాత పాఠశాల చెంతకు..

ఘనంగా ఆత్మీయ కలయిక

**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మే 11** మనకు తెలిసిన వ్యక్తే కొద్ది రోజుల తర్వాత కనిపిస్తేనే ఎంతో ఆనందంగా పలకరించి మాట్లాడుతాం.. అదే 10 సంవత్సరాలు కలిసి చదువుకొని ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం ఎవరి గమ్యంలో వారు వెళ్లి మళ్లీ 27 ఏళ్ల తర్వాత ఒక్క చోట కలిసిన వారి ఫీలింగ్స్ ఎలా ఉంటాయో చెప్పనక్కర్లేదు. ఆత్మీయ సమ్మేళనంతో అందరూ ఒక్క చోట కలిస్తే ఇక ఆ ఆనందానికి అవధులుండవు.. ఆ మధురమైన క్షణాలు, మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 27 ఏళ్ల తర్వాత కూసుమంచి మండలం చెగోమ్మ గ్రామంలోని జడ్.పి.హెచ్. ఎస్ హైస్కూల్లో కలుసుకుని ఆనందంగా గడిపారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చెగోమ్మ గ్రామం లో జడ్పీ హైస్కూల్ 1998-1999 విద్యార్థులు. జీవితంలో స్నేహితుల పాత్ర ఎంతో కీలకం. ఆట పాటలు, చిల్లర పనులు కష్టం సుఖం ఇలా ఏదైనా కాని అన్నింట్లో మన వెన్నంటే ఉండీ సపోర్ట్ చేసేది ఒక స్నేహితులు మాత్రమే. అందరి కన్నామన జీవితంలో చెరగని ముద్ర వేసేది పదవ తరగతి వరకు చదువుకున్న దోస్తులు.. వారితో ఉన్న జ్ఞాపకాలు ఎన్నటికి మరచిపోనివి మరుపు రానివి.. పదో తరగతి తర్వాత దూరమైన అలాంటి స్నేహితులను మళ్లీ 27 ఏళ్ల తర్వాత అందరు ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలుసుకుంటే ఎంత ఆనందంగా ఉంటుందో.. అలానే ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తను చదువుకునే రోజులు.. చేసే అల్లరి.. స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు.. వారితో కలిసి ఆడిన ఆటలు.. చిన్న చిన్న గ్యాంగ్లు.. అవన్నీ ఓ మధురమైన క్షణాలు, మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 27 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. వారికి చదువును బోధించిన ఉపాధ్యాయులను సన్మానం చేయడంతో పాటు వారు స్కూల్లో చదివినప్పుడు జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఎంతో



ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు మురళి,ఖాన్,శంకర్ రెడ్డి,రంగా చార్యులు,శ్రీను, జానకి రాములు, శివరాణి, ఆర్గనైజర్లు రామారావు,అశోక్,నరసింహారావు,రమేష్,సంగీత,సునీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు



**గార్ల, మే 11 (అక్షర రేఖ)** తమిళనాడులో టీవీకే పార్టీ ఆధ్వర్యంలో మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని ముందుంచుకుని సామాజిక న్యాయం, సమానత్వం మరియు ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహిస్తూ ప్రజల ఆదరణతో టీవికె పార్టీ అధినేత విజయ్ జోసెఫ్అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రి అయిన సందర్భంగా అంబేద్కర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని,సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమిళనాడు వంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంలో మహనీయులను స్మరించుకుంటూ,ప్రజా సేవకు కట్టుబడి నాయకత్వం వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభిమాన సంఘం నాయకులు గులగట్టు బాబు, గద్దపాటి నరసింహారావు,పిల్లలమర్రి వీరస్వామి, ఏసుమల్ల రాజశేఖర్,రడం వెంకన్న, బాదం రాజేష్ పాల్గొన్నారు.

## గ్రేటర్ జర్నలిస్టుల సొసైటీని గుర్తించండి

-మంత్రి పొంగులేటి కి సొసైటీ ప్రతినిధుల విజ్ఞప్తి

-అర్హులైన జర్నలిస్టులందరికి న్యాయం చేస్తాం

-సొసైటీలన్నీ ఏకతాటిపైకి రావాలన్న మంత్రి





**హైదరాబాద్, ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మే 11:** జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు కేటాయింపులో తమ గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ని గుర్తించాలని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు వారు సోమవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి సొసైటి వివరాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు నివాస స్థలాలు, గృహ వసతి కల్పించేందుకు 2008 లో తమ ఏర్పడిందని, ఈ సొసైటీలో గడిచిన 17 సంవత్సరాలలో నాలుగు దఫాలుగా జర్నలిస్టుల సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని, ప్రస్తుతం సొసైటీలో హైదరాబాద్ జిల్లాతో సహా జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ మున్సిపాలిటీలలో వివిధ పత్రికలు, టీవీ చానళ్ళలో పని దాదాపు వెయ్యి మందికి పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. అయినప్పటికీ తమ సొసైటీని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవడం లేదని, జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలతో ఏర్పాటు చేసే సమావేశాలకు సొసైటీని ఆహ్వానించకపోవడం, జేఏసీ లో తమను భాగస్వామ్యం చేయకపోడం చాలా బాధాకరమని అన్నారు. ప్రజా ప్రభుత్వానికి మేము వ్యతిరేకం కాదని, తమ సొసైటీకి స్థలం ఇవ్వాలని గత ప్రభుత్వాన్ని పలు మార్లు అడిగినప్పటికీ స్థలం ఇవ్వలేదని,సొసైటీ నిబంధన ప్రకారం స్థలం కేటాయిస్తే అందుకు ప్రభుత్వం నిర్ణయించిన నామినల్ ధర చెల్లించడానికి తాము సిద్ధంగా ఉన్నామని కూడా గత ప్రభుత్వానికి పలు మార్లు తెలియజేయడం జరిగిందని, అయినా అప్పటి ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలోనైనా తమ సొసైటీ సభ్యులైన జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు కేటాయించి న్యాయం చేయాలని వారు మంత్రిని కోరారు. అనంతరం మీడియా అకాడమీ ఛైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డిని, ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్ ముకుంద రెడ్డిని కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళస్థలాలిస్తాం -సొసైటీలన్ని ఏకం కావాలి -మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తమ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలు ఇవ్వడానికి చిత్తశుద్ధతో ప్రయత్నం చేస్తుందని, ఇందుకోసం జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలన్ని ఏకతాటిపైకి రావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, ఐఅండ్ పీఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం సచివాలయంలో తనను కలిసిన గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ, అన్ని సొసైటీలు కలిసి జేఏసీగా ఏర్పడి అర్హులైన జర్నలిస్టుల జాబితాను తయారు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో చైర్మన్ మసూదన్ రెడ్డి



**అక్షర్ రేఖ రిపోర్టర్ ఎం జె మే 11 యాచారం** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజవర్గంలో పరిధిలో తొర్రూరు గ్రామంలో నెలకొన్న అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మసూదన్ రెడ్డి గడ్డన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీమతి మేకం లక్ష్మి అంజయ్య అవమానం మేరకు ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు మరియు తదితరులుపాల్గొన్నారు

## ప్రభుత్వ విద్య బలోపేతం విద్యార్థినులకు మెరుగైన వసతులకు కృషి ..

-ఎమ్మెల్యే కోవలక్ష్మి




**?రెబ్బెన, (అక్షర రేఖ);** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఈరోజు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి , జిల్లా కలెక్టర్ కె. హరిత , భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ , ప్రభుత్వ విద్య బలోపేతం కావడానికి విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఈ అదనపు తరగతి గదులను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం, ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి,వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కర్నాతం సంజీవ్, వైస్ చైర్మన్ రంగు మహేష్, మాజీ మండల అధ్యక్షులు పోటు శ్రీధర్ రెడ్డి, సర్పంచ్‌లు దుర్గం భరద్వాజ్, మాదాసు రవీందర్, ఉప సర్పంచ్‌లు జగదీష్ వరలక్ష్మి, మామిడి లక్ష్మి, నాయకులు మధునయ్య, బుర్స పోచమల్లు, అరుణ మురళి గౌడ్,పద్మ, విలాస్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, పాఠశాల యాజమాన్యం ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గోడకొండ్ల మాల్ వెంకటేశ్వరా నగర్‌లో విషాదం

**చింతపల్లి మే 11 అక్షర రేఖ**



నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల మాల్ వెంకటేశ్వరా నగర్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. అర్కపల్లి జంగయ్య కొడుకు అర్కపల్లి మణి (21) యువకుడు ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, యువకుడు ఇంట్లో ఉరి వేసుకున్న స్థితిలో కనిపించగా వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. అనంతరం అతడిని గోడకొండ్ల మాల్‌లోని లైఫ్ స్టార్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో వెంకటేశ్వరా నగర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బండి సంజయ్ పై చర్యలేవి

బీజేపీ తీరుపై డిసిసి అధ్యక్షులు ఫైర్




**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మే 11** దేశం కోసం ధర్మం కోసం అంటూ అనేక ప్రగల్భాలు పలికే బీజేపీ నాయకులు కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరత విషయంలో ఎందుకు స్పందించడం లేదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మండిపడ్డారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ...బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ఒక మైనర్ బాలిక ను పలు సార్లు స్నేహం పేరుతో ఫామ్ హౌస్ కు రప్పించుకొని కూల్ డ్రింక్స్ లో మత్తు మందు కలిపి అత్యాచారానికి పాల్పడ్డ సంఘటనపై బీజేపీ ఇంకా ఎందుకు మౌనంగా ఉంది అని ప్రశ్నించారు. ఇక్కడ హిందు బాలికకు అన్యాయం చేసిన బండి భగీరత పై చర్యలు తీసుకోవడం లో బీజేపీ మౌనాన్ని ఏమనాలి అని అన్నారు. కంచే చేను మేసిన చందంగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ కొడుకు బరితెగించి చేసిన ఈ వికృత క్రీడలో బండి సంజయ్ కు బాధ్యత లేదా అని అన్నారు. బీజేపీ పార్టీ కి, కేంద్ర ప్రభుత్వానికి సమాజం పట్ల బాధ్యత ఉంటే వెంటనే బండి సంజయ్ ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి అని డిమాండ్ చేశారు. బండి సంజయ్ కు నీతి, నిజాయితీ ఉంటే ఈ కేసు కొనసాగుతున్నంత కాలం ఆయన ఎంపీ,, మంత్రి పదవికి రాజీనామా చేసి కేసు విచారణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే విదంగా సహకరించాలి అని సవాల్ విసిరారు.బీజేపీ దేశం కోసం, ధర్మం కోసం చేసే రాజకీయాలు ఈ విషయంలో నిరూపించుకోవాలి అని డిమాండ్ చేశారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మం...

పోగొట్టుకున్న బ్యాగ్ అప్పగించిన ట్రాఫిక్ పోలీసులు, ఆటో డ్రైవర్




**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మే 1 1**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్వారం గ్రామానికి చెందిన మాలోతు మంజుల వైద్యం కోసం ఖమ్మం నగరానికి వచ్చి పాత బస్టాండ్ లో ౦0414697 గల ఆటోలో ఎక్కి శ్రీ చక్ర హాస్పిటల్ కి వెళ్లి చూసేసరికి బ్యాగు ఆటోలో మర్చిపోయినట్లు గుర్తించి సమీపంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వచ్చి ఆటో పై వున్న గుర్తులతో ఫిర్యాదు చేశారు. ట్రాఫిక్ పోలీసులు పాత బస్టాండ్ వద్ద ఆటో అడ్డాలో వివరాలు సేకరించి ఆటో డ్రైవర్ కు సమాచారం ఇవ్వండంతో ఆటో డ్రైవర్ బ్యాగ్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి మాలోత్ మంజుల కు ట్రాఫిక్ పోలీసుల సమక్షంలో బ్యాగు తో పాటు అందులోని 20 వేల నగదును అప్పగించినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ ను, ట్రాఫిక్ సిబ్బందిని ఇన్స్పెక్టర్ అభినందిచారు. పి ఆర్ వో

## నేతలపై అపనమ్మకమే...

క్లైమాక్స్‌లో బిగ్ ట్విస్ట్.. మహానాడు వేదిక చేంజ్.

**నెల్లూరు :** తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ మహానాడు జరిపినా తమ సొంత ఇంటి కార్యక్రమంగానే భావిస్తుంటారు టీడీపీ క్యాడర్. అలాంటి పసుపు పండుగ జరిపే అవకాశం ఈ సారి మొదట సిక్కోలు గడప తొక్కింది. రాక రాక జిల్లాకు ఛాన్స్ ఇచ్చినట్లే ఇచ్చి..మహానాడును నెల్లూరుకు ఎందుకు తరలించారంటూ కార్యకర్తలు పెదవి విరుస్తున్నారట. అయితే పసుపు పండుగ నెల్లూరుకు షిఫ్ట్ కావడం వెనుక సిక్కోలు టీడీపీలో ఇంటర్నల్‌గా పెద్ద కథే నడిచిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.ఏపీ పాలిటిక్స్‌లో ఎప్పుడూ హాట్ టాపిక్‌గా ఉండే జిల్లా శ్రీకాకుళం. ఏ పార్టీ అధికారంలో ఉన్నా జిల్లా నేతలకు పెద్దపీట వేస్తుంటారు ఆ పార్టీ అధినేతలు. ఇక టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి కంచుకోటగా నిలిచిన జిల్లా ఇది. స్వయంగా ఎన్టీఆరే శ్రీకాకుళం జిల్లా నుంచి బరిలోకి దిగి గెలిచారంటూ తెలుగు తమ్ముళ్లు గుర్తు చేస్తున్నారు. 2024లో కూడా సిక్కోలు వాసులు టీడీపీకి బ్రహ్మరథం పట్టడంతో క్లీన్ స్వీప్ చేశారు. దీంతో టీడీపీ అధినేత కూడా కింజరాపు అచ్చెన్నాయుడుకు రాష్ట్ర మంత్రి వర్గంలో..రామ్మోహన్ నాయుడుకు కేంద్ర మంత్రివర్గంలో అవకాశం ఇచ్చారు. ఇక క్యాడర్‌తో సమావేశంలో భాగంగా జిల్లాలో ఈ సంవత్సరం టీడీపీ పసుపు పండగ మహానాడు సిక్కోలులోనే నిర్వహిస్తామని హామీ ఇచ్చారు టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్.ఇచ్చిన మాట ప్రకారం ఈ సంవత్సరం శ్రీకాకుళం జిల్లాలోనే టీడీపీ మహానాడుకు ఏర్పాట్లు చేయాలంటూ లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు. పార్టీ పెద్దలు, జిల్లా ఇంచార్జ్ మంత్రితో సహా టీడీపీ కీలక నేతలంతా రంగంలోకి దిగారు. మహానాడుకు అనువైన స్థలాల కోసం జల్లెడ పట్టారు. శ్రీకాకుళం జిల్లాలోని పైడి భీమవరంతో పాటు శ్రీకాకుళం పట్టణంలోని చాపురం, పాత్రునివలస వంటి ప్రాంతాల్లో పర్యటించి అనువైన స్థలాలు ఎంపిక చేశారు. వాస్తు సిద్దాంతులు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇక పనులు షూరూ చేయండని అధిష్టానం నుంచి ఆదేశాలు కూడా వచ్చాయి. జిల్లాలో మహానాడు జరుగుతుందంటూ తెలుగు తమ్ముళ్లు సైతం ఖుష్ అయ్యారు. సీన్ కట్ చేస్తే క్లైమాక్స్‌లో బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. మహానాడు వేదిక శ్రీకాకుళం జిల్లా నుంచి నెల్లూరుకు మారిపోయింది. దీంతో సిక్కోలు టీడీపీ క్యాడర్ అంతా షాక్ అయిపోయిన పరిస్థితి.తెలుగు వార్తలుమహానాడు వేదిక మార్పునకు సిక్కోలు టీడీపీ నేతల తీరే కారణమన్న చర్చ జరుగుతోంది. ఉత్తరాంధ్రలో ప్రధానమంత్రి మోదీ పర్యటన ఉందని..ఆ కార్యక్రమాన్ని కూడా పెద్దఎత్తున నిర్వహించే ప్లాన్ ఉండటంతోనే మహానాడు వేదికను మార్చినట్లు పైకి చెబుతూ వస్తున్నారు నేతలు. కానీ అసలు కారణం వేరే ఉందంటూ గుసగుసలు మొదలయ్యాయి. మహానాడు నిర్వహణ, ఏర్పాట్లు కోసం ఇనీషియేషన్ తీసుకోవాల్సిన సిక్కోలు టీడీపీ ముఖ్యనేతలు అధిష్టానం ఆశించినంత ఉత్సాహం చూపించలేదట. పసుపు పండుగ అంటే దాదాపు 20 రోజులు అక్కడే మకాం వేయాలి. అతిథులకు వసతి ఏర్పాట్లు, పసందైన వంటకాలు వడ్డించడం వంటివి చాలా రిస్క్. ఈ స్థాయిలో ఎఫర్ట్స్ పెట్టి మహానాడు నిర్వహణకు అరేంజ్‌మెంట్స్ చేసేందుకు కీలక నేతలెవరూ ముందుకు రాలేదన్నది ఇన్‌సైడ్ టాక్.ఏదో లోకేశ్ నుంచి ఆదేశాలు వచ్చాయి కాబట్టి ..స్థల పరిశీలన అంటూ హడావుడి చేశారే తప్ప..లీడర్లలో సీరియస్‌నెస్ కనిపించలేదట. దీంతో శ్రీకాకుళం నేతలను నమ్ముకుంటే..సీన్ సితారైపోతుందని భావించిన పార్టీ పెద్దలు..వెంటనే మహానాడు వేదికను మార్చేశారట.

# వైభవంగా బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి





**అక్షర్ రేఖ విలేఖరి మే 11 యాచారం** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో తొర్రూరు గ్రామంలో వైభవంగా బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి. ఆలయం వరకు నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే తెలంగాణ గ్రామీణ సంస్కృతిక బీరప్ప ఉత్సవాలు పత్రికగా పేర్కొన్న మల్ రెడ్డి. తెలంగాణ గ్రామీణ సంస్కృతిక బీరప్ప ఉత్సవాలు ప్రతి కల నీ తరతరాల సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి తెలిపారు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం తొర్రూరు గ్రామంలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు భాగంగా సోమవారం బీరప్ప కామారతి కళ్యాణం కనుల పండుగ జరిగింది వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తల్లిలాగా వారితో కలిసి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి కళ్యాణం కనులారా వీక్షించి స్వామి వారి ఆశీస్సులు తీసుకుని మొక్కులు సమర్పించారు ఆధునిక కాలంలో జానపద కళలు అంతరించిపోకుండా తమ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఒగ్గు కళాకారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు బీరప్ప స్వామి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశించారు ఆలయ అభివృద్ధి కురుమల సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తారని మల్రెడ్డి హామీ ఇచ్చారు ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే రంగారెడ్డిని ఘనంగా సన్మానించారు భక్తుల సౌకర్యార్థం గ్రామం నుంచి ఆలయం వరకు 50 లక్షల తో నిర్మించిన సిసి రోడ్డును ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రారంభించారు వేడుకల వేల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులు నాయన ఆదేశాలు ఇచ్చారు

# పోలీసులు వెంటనే సాయి భగీరథను అరెస్టు చేయాలి

**తరిగోప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు: పింగిలి జగన్మోహన్ రెడ్డి**



**తరిగొప్పుల(అక్షర రేఖ) మే:11** తరిగొప్పుల: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ను కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అనంతరం మాట్లాడుతూ బండి సంజయ్ కుమారుడు సాయిభగీరథ ను అమ్మాయిని వేధింపుల కేసులో పోక్సో చట్టాన్ని అమలు చేసి నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు, గతంలో కూడా కాలేజీలో ర్యాగింగ్లకు పాల్పడుతూ అడ్డంగా దొరికిపోయి ఇప్పుడు మైనర్ అమ్మాయిల జీవితాలను పాడు చేయడం ఏం చేసినా కూడా మా నాన్న అండదండలు ఉన్నాయని అధికారం పెట్టుకొని ఆడింది ఆటగా చేస్తున్నారని దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని సాయ సహకారాలు అందిస్తున్నారని పూర్తిగా శాంతి భద్రతలు తెలంగాణలో క్షీణించిపోతున్నాయని వెంటనే బండి సంజయ్ కుమార్ ని అరెస్టు చేయాలని లేని ఎడల తీవ్రమైన ఉద్యమాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పిపోయాయన్నారు. మైనర్ బాలిక మూడు నెలలుగా న్యాయం కోసం పోరాడాల్సి రావడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. బాధితురాలు, ఆమె కుటుంబాన్ని నేరస్తుల్లా వేధించడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. బేటీ బచావో అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పే బీజేపీ నాయకత్వం.. ఇప్పుడు కేంద్ర మంత్రి కుటుంబంపై వచ్చిన ఆరోపణల విషయంలో ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు. మైనర్ బాలిక అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు వెంటనే స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తున్నదని అన్నారు. బాధితురాలిపైనే ఎదురు కేసులు నమోదు చేయడం అమానుషమని.. హనీ ట్రాప్, వసూళ్ల పేరుతో ఒక మైనర్ బాలికను వేధించడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిసి బాధిత కుటుంబానికి అన్యాయం చేస్తున్నాయనే అనుమానం ప్రజల్లో పెరుగుతున్నదని ఆరోపించారు. బాలికకు సంబంధించిన ఈ ఘటనలో రాష్ట్ర బీజేపీ నేతలు నోరుమెదపకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. బండి సంజయ్ను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు." ఈ కార్యక్రమంలో అధికార ప్రతిని ధి చిలువేరు లింగం, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుర్ర మల్లయ్య, దండం శ్రీనివాస్, రాజు, జొన్న గౌని సుదర్శన్ గౌడ్, ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, భూక్య జూములాలు నాయక్, వంగరామరాజు, రాజు అంకం రాజారాం, సుంకరి రాజయ్య, బత్తిని సురేందర్, నే తుల సత్తయ్య, ఖాతా టోనీ, తాళ్ల పెల్లి పోచయ్య, బూస యాదగిరి,చింతల జైపాల్, అంకం శ్రీను, వెంకటేశ్వర్లు, థామస్, చారి, తదితరులు పాల్గొన్నారు

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు లక్ష్యాలను ప్రతి శాఖ పూర్తి చేయాలి...

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
**ప్రతి శాఖకు నోడల్ అధికారిని నియమించి**
**ఉద్యోగులను సభ్యత్వ నమోదుకు ప్రోత్సహించాలి**
**200 మందికి పైగా ఉద్యోగులు ఉన్న శాఖలు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**



**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మే-11** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు లక్ష్యాలను ప్రతి శాఖ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదుకు అధికారులు పూర్తి సహకారం అందించాలని, ప్రతి శాఖలోని ఉద్యోగులను సభ్యత్వం నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలనిసూచించారు. ప్రతి శాఖకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి సభ్యత్వ నమోదు ప్రక్రియను పర్యవేక్షించాలని, ప్రతి శాఖకు లక్ష్యాలను నిర్ధారించి వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అధికారి స్వయంగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని సూచించారు. అత్యవసర సమయాల్లో రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల నుంచి కనీసం సుమారు వెయ్యి సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్య, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఆర్ అండ్ బి తదితర శాఖలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. 200 మందికి పైగా ఉద్యోగులు ఉన్న శాఖలు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాల నమోదుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్ష స్వాముల ఇరుముడి.... హనుమాన్ దీవెనలు ప్రజలపై ఉండాలి....

**శ్రీ మహాదేవ స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ కూరేళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా రేణుక దంపతులు...**



**రఘునాథపల్లి/ అక్షర రేఖ ) మే 11:** హనుమాన్ దీక్ష వేసుకున్న స్వాములు మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన రఘునాథపల్లి లోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో ఆలయ పూజారి పిండిపోలు శ్రీనివాస్ శర్మ నేపథ్యంలో హనుమాన్ దీక్ష వేసుకున్న స్వాములకు ఇరుముడి కట్టారు...భక్తులు స్వాములు పరమశివునికి అభిషేకాలు.. ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది... ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ ఉపేందర్ గుప్తా రేణుక దంపతులు మాట్లాడుతూ... పవిత్రమైన హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దీక్ష చేసిన భక్తులు స్వామివారి కృప ఎప్పటికీ ఉండాలని ఆయన కోరారు.. హనుమాన్ భక్తులు జై హనుమాన్ జై జై హనుమాన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం వాసవి క్లబ్ వనిత క్లబ్ మరియు గ్రాూ లు, సభ్యుల ఆధ్వర్యంలో మాలదారులకు శాలవతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలదారులు మాజీ జెడ్పిటిసి సభ్యులు బొల్లం అజయ్ మణికంఠ,సీనియర్ జర్నలిస్టు కందుల అనిల్ కుమార్, నరసింహ చారి,కోళ్ల సాయికుమార్ గౌడ్,నితిన్, సంతోష్,మరాటి శ్రీశైలం కురుమ, కందుల మహీధర్ పటేల్, గణేష్ భక్తులు కూరెళ్ళ వేద కుమార్ గుప్తా దంపతులు, వినయ్ కుమార్ గుప్తా,లగిశెట్టి లింగయ్య దంపతులు, గుర్రాల దిలీప్ కుమార్ పటేల్, యాదగిరి, హరీష్ గౌడ్ మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భావన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా కమిటీ ఎన్నిక




**రఘునాథపల్లి/ అక్షర రేఖ) మే11** టిబిఎన్ఆర్ కేస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రన్న పిలుపుమేరకు జిల్లా కమిటీ వెన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి రసమల కొమురయ్య హాజరై మాట్లాడుతూ నూతన కమిటీ ఎన్నుకోవడం జనగామ జిల్లా రెండోసారి పనితీరు చూసి కార్మికుల సేవలో భాగంగా చైతన్య పరచడం కార్మికులకు వెన్నంటే ఉంటావని నా వంతు బాధ్యత అని అన్న రు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు జనగామ జిల్లా అధ్యక్షునిగా తుడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామన్న తాండ్ర,జిల్లా కోశాధికారి నాగిళ్ళ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లందుల బిక్షపతి, ఉపాధ్యక్షులు తోట సునీల్, ఉపాధ్యక్షుడు కుంటి రామ్ నరసయ్య, గన్నాక లక్ష్మయ్య, బొమ్మెర యాకయ్య, దామెర బాల నరసయ్య, ఉపాధ్యక్షులు అమరోజి బాబు, నిర్మల సత్యం, కుంటి భీమయ్య, గాదె అశోక్,కార్యదర్శులు రోడ్డ రాజు,కార్యదర్శి తిప్పారపు ఉప్పలయ్య, కార్యదర్శి గిద్యాల రవీందర్ కార్యదర్శి పోకల శ్రీనివాస్ కార్యదర్శి పేట రాములు కార్యదర్శి పసుల ఏలియా కార్యదర్శి బద్దిస్టి బాబు కార్యదర్శి ఇల్లందుల సుధాకర్ ప్రచార కార్యదర్శులు తాడూరి సత్యం, కార్యదర్శి కడారి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి జాగిలాపురం రమేష్, అప్పల కుమార్, కే శ్రీనివాస, కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో సలహాదారులు నాయిని రామస్వామి, రాష్ట్ర నాయకుల . ఈ కార్యక్రమానికి జనగామ టౌన్ ఉపాధ్యక్షులు తిప్పారపు రామచందర్, రఘునాథ్ పల్లి మండలం ప్రచార కార్యదర్శి ఇమామ్ నరేష్ బాబు, నీరటి వీరస్వామి, తదితర కార్మికులు పాల్గొన్నారు

## బస్సులు బందు తో ప్రజలు ఇబ్బందులు




**అక్షర్ రేఖ విలేఖరి మే 11 యాచారం** యాచారం మే 11 ఇబ్రహీంపట్నం డిపో పరిధిలో సెలవుల పేరుతో గ్రామీణ ప్రాంతాలకు బస్సులు బంద్ చేసి ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్న ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ మరియు ఇబ్రహీంపట్నం డిపో పరిధిలోని తాటిపర్తి మేడిపల్లి కొత్తపెల్లి కందుకూరు మొండి గౌరెల్లి అమంగల్ అజిలాపురం నైట్ హాల్ట్ బస్సులు లేక హైదరాబాదు నుంచి గ్రామీణ ప్రాంతాలకు వచ్చే ప్రజలు. గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాదుకు పోవు ప్రజలు రైతులు, విద్యార్థులు మహిళలు యువకులు ఉపాధి కూలీలు సామాన్య ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు కావున దయచేసి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజావాణిలో ఆర్డీవో అనంతరెడ్డి కు వినతి పత్రం అందజేసిన పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు పొద్దుటూరు రవీంద్ర గుప్తా ఈ రవీందర్ గుప్తా మాట్లాడుతూ బ్రాండ్ పట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ కు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందన లేకపోవడంతో ఈరోజు ప్రజావాణిలో వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు ఇప్పటికైనా స్పందించి బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులు కోరారు లేనిచో ప్రజలతో కలిసి ఆందోళన చేయిస్తామని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో పి ఆర్ జి ఫౌండేషన్ సభ్యులు పొద్దుటూరు సురేందర్ గుప్త ఉన్నారు

## కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారు..



**జమ్మికుంట మే 11 (అక్షర రేఖ)** జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారు మాట్లాడుతూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు మైనర్ బాలిక పై అఘాయిత్యానికి పాల్పడిన సందర్భంగా నమోదైన ఫొక్సో కేసులో రాష్ట్ర ముఖ్యమంత్రి తో కుమ్మక్కైన బండి సంజయ్ ఎన్నో విషయాలలో నీతులు మాట్లాడిన బండి సంజయ్ తన కొడుకును కాపాడే విషయంలో మైనర్ బాలికకు అన్యాయం చేస్తూ మహిళ సమాజాన్ని కించపరుస్తూ కేంద్ర సహాయ మంత్రి స్థానంలో ఉండి సమాజానికి ఏం సూచన చేస్తున్నారు అంటూ మండి పడిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారు బండి సంజయ్ వెంటనే రాజీనామా చేసి తన కొడుకును ఫొక్సో కేసులో నిందితులకు ఏ శిక్ష పడుతుందో ఆ శిక్ష పడేలా సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ కోలుగురి సురేష్, పొనగంటి రాము, చింతల శ్రీనివాస్గూజా చైర్మన్ పోనగంటి సంపత్,మంద రాజేష్, పోల్సనీ వేణుగోపాల్ రావు,భిక్షపతి, శివశంకర్,శివ నాయకులు శ్రీనివాస్,రాము,సందీప్,నదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
**రాబోయే 15 రోజుల్లో 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలి**
**నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి**
**ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి**




**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మే 11:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తాజా ఓటరు జాబితాను 2002 ఎస్ఐఆర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో రాబోయే 15 రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను ప్రోత్సహించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను అన్ని వనరుల నుంచి గుర్తించి నియమించుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రారంభమైన తర్వాత ప్రతిరోజూ ఫారాల పంపిణీ, సేకరణపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, నిజమైన ఓటరు ఎవరూ కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ఆదేశించారు. మ్యాపింగ్ పురోగతిని పెంచేందుకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సిఈఓ తో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి వివరించారు. గత సమీక్ష సమావేశం నాటికి జిల్లాలో మ్యాపింగ్ శాతం 36 శాతంగా ఉండగా, ప్రస్తుతం అది 42 శాతానికి చేరుకుందని తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ప్రతిరోజూ ప్రత్యేకంగా పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని చెప్పారు.ఉదయం, సాయంత్రం సమయాల్లో మరింత విస్తృతంగా ఫీల్డ్ స్థాయిలో పనులు నిర్వహిస్తున్నామని, రాబోయే 15 రోజుల్లో కనీసం 50 శాతం మ్యాపింగ్ పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఖమ్మం కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలను అగచాట్లకు గురిచేస్తున్న ప్రభుత్వం ఆగం కాక తప్పదు.

**వనపర్తి :** తేమ పేరిట జలగలలాగ రైతులను దోచుకుంటున్న మిల్లర్లు,అధికారులు. ధాన్యం కొనుగోలు ప్రకటనలకే పరిమితం. వరి,మొక్కజొన్న వెంటనే కొనుగోలు చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మెరుపు ధర్నా. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి వరి,మొక్కజొన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కొనుగోలు కేంద్రాలు తాళ్ళ చెరువు,చినగుంటపల్లి,గోపాల్ పేట మరియు వనపర్తి మార్కెట్ యార్డును సందర్శించి రైతుల గోడు విని మార్కెట్ యార్డులో మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు పండించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నెలల తరబడి వేచి చూస్తున్న రైతులను ముప్పతిప్పలు పెట్టడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని దుయ్యబట్టారు. ప్రతిగింజ కొంటాం అన్న మంత్రుల,అధికారుల మాటలు ప్రకటనలకే పరిమితం అయ్యినాయని విమర్శించారు. రైతుబంధు ఇవ్వకున్న,కరెంటు కోతలు ఉన్నా, సాగునీరు ఇవ్వకున్నా అష్టకష్టాలు పడి పండించిన వరి మొక్కజొన్న ధాన్యములను కొనకుండా రైతులను హరిగోసలు పెడుతున్న ప్రభుత్వం ఆగం కాక తప్పదని హెచ్చరించారు. ట్రాన్స్పోర్టు,హమాలీల కొరత,గన్ని బ్యాగుల కొరత తీర్చకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. యాసంగి పంటలో ఎటువంటి తరుగు ఉండదని తెలిసి కూడా క్వింటాలుకు 10కిలోల తరుగు తీస్తూ రైతులను జలగల లాగ మిల్లర్లు, అధికారులు కుమ్మకై దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం యాసంగిలో రైతులు 65లక్షల 45వేల ఎకరాలలో వరి సాగు చేశారని 1కోటి 50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం ఉన్నప్పటికీ కేవలం 15,16లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మొక్కజొన్న పంటను 16లక్షల 46వేల ఎకరాల లో సాగు జరిగిందని వర్షాభావం వల్ల రైతులు మొక్కజొన్న









పంటకు ప్రాధాన్యత ఇచ్చారని ఎక్కడ చూసినా మొక్కజొన్న కుప్పలు కుప్పలుగా రాశులు కనిపిస్తున్నాయని నేటికి ఒక్క క్వింటాలు మొక్కజొన్న కొనుగోలు చేసిన దాఖలాలు లేవని అన్నారు. కె.సి.ఆర్ హయాములో రైతులకు సకాలములో యూరియా ,కరెంట్,సాగునీరు అందించి మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో రైతులు వైభోగంగా గ్రామాలలో బొడ్రాయి,పెద్దమ్మ పండుగలు నిర్వహించుకుని సౌభాగ్యంగా ఉన్నారని కొనియాడారు. కనీసం యూరియా అందించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆరోపించారు. అన్నదాతలను అగచాట్లకు గురిచేస్తున్న ప్రభుత్వం ఆగం కాక తప్పదు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# బండి సంజయ్ కుమారుడిపై తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి కక్షపూరితంగా వ్యవహరించడం లేదు

**హైదరాబాద్ :** మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి గా మీరే స్వయంగా మీ కుమారుడి పై వచ్చిన ఆరోపణలను విచారణ చేయాలని కోరాల్సిందిమీ మీద కుట్ర చేస్తున్నారని , సానుభూతి పొందే ప్రయత్నం ఆపాలి. అమ్మాయి మిమ్మల్ని కలిసిన మాట వాస్తవమా కాదా, అమ్మాయితో బాబు తిరిగిన మాట వాస్తవమా కాదా వాటిని నిరూపించుకునే ప్రయత్నం చేయాలి.ముందు మీ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి పొరపాటు జరిగినా మీరు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉండి చట్టం తన పని తాను చేసుకునే విధంగా ఉండాలని కోరుకుంటున్నాఎవరి పట్ల తెలంగాణ ప్రభుత్వానికి వివక్ష లేదు,తెలంగాణ బిడ్డలను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వానికి ఉందితప్పకుండా తెలంగాణ ఆడబిడ్డలకు విశ్వాసం కలిగిస్తున్న..ఇలాంటి చర్యల్లో బాధితులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది మున్నూరు కాపు సంఘ నాయకులు వివక్షపూరితంగా



వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. ఆ అమ్మాయి కూడా మున్నూరు కాపు చెందిన అమ్మాయి అని తెల్సింది.ఇందులో ఎవరు ఎవరిని బ్లేమ్ చేయడానికి వాడడం లేదుముఖ్యమంత్రి డిజిపితో మాట్లాడి విచారణకు ఆదేశించారుమహిళా డీసీపీ అధికారి తో విచారణ జరుగుతుంది.దోషులు ఎంతటి వారైనా చట్టం ముందు తప్పించుకోలేరునిష్పక్షపాతంగా విచారణ జరపాలని స్వయంగా ముఖ్యమంత్రి డీజీపీ ని ఆదేశించారు.రాజకీయ ఒత్తిడి జరిగి విచారణలో ఎలాంటి మార్పులు ఉండవుఅటువంటి సంఘటనలు జరిగి ఉంటే దోషి మీద కఠిన చర్యలు తీసుకోవడం లో వెనకడుగు వేసే ప్రసక్తి లేదుఈ అంశంలో బీసీ ల అంశం తెరమీదకు తేవడం సరికాదు.అధికారాన్ని అడ్డం పెట్టుకొని విచారణకు అడ్డుకుంటే ప్రజాస్వామ్యం గౌరవించదుఇలాంటి సంఘటనలు జరిగినపుడు మన వ్యక్తిత్వానికి ఇబ్బంది అయినప్పుడు ఒక అడుగు ముందుకు వేసి మనమే విచారణకు ఆదేశించాలి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పోలీసులు పూర్తిస్థాయి విచారణ జరిగి దోషులు కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నా.

# మోడీ ముందుచూపు... దేని కోసం

**హైదరాబాద్ :** హైదరాబాద్లోని పరేడ్ గ్రౌండ్లో జరిగిన సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా తలెత్తిన ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, దేశ ప్రయోజనాల దృష్ట్యా కరోనా సమయంలో మనం అలవాటు చేసుకున్న పని పద్ధతులను మళ్లీ ఆచరణలోకి తీసుకురావాలని ప్రధాని కోరారు. సాధ్యమైతే చోట ఇంటి నుండే పనిచేసే విధానాన్ని ప్రోత్సహించాలన్నారు. అనవసర ప్రయాణాలను తగ్గించి, ఆన్లైన్ మీటింగ్లు, వీడియో కాన్ఫరెన్స్ల ద్వారా పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ పద్ధతులు పాటించడం వల్ల ఇంధనం ఆదా అవ్వడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల విదేశీ మారక ద్రవ్యంపై భారం పడుతోందని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత వాహనాలకు బదులుగా మెట్రో రైలు, ఆర్టీసీ బస్సులను ఉపయోగించాలని కోరారు. సొంత వాహనాలు వాడాల్సి వస్తే ఒకే వాహనంలో ఎక్కువ మంది వెళ్లాలని సూచించారు. సాధ్యమైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. దేశం నుండి విదేశీ కరెన్సీ బయటకు వెళ్లకుండా అడ్డుకునేందుకు ప్రజలు కొన్ని నియంత్రణలు పాటించాలని ప్రధాని కోరారు.అనవసరమైన విదేశీ పర్యటనలు, ఓవర్సీస్ వెకేషన్లను పక్కన పెట్టాలని, వాటికి బదులుగా దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని కోరారు.విదేశాల్లో పెళ్లిళ్లు చేసుకోవడం మానుకుని, భారత్లోనే వేడుకలు జరుపుకోవాలని సూచించారు. విదేశీ మారక ద్రవ్యంపై ఒత్తిడిని తగ్గించడానికి కనీసం ఒక ఏడాది పాటు అనవసరమైన బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని ప్రజలను కోరారు.అంతర్జాతీయ విభేదాలు, సరఫరా గొలుసులో అంతరాయాల వల్ల ఏర్పడిన సవాళ్లను భారత్ సమిష్టిగా ఎదుర్కోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం యావత్త దేశాన్ని మళ్లీ లాక్డౌన్ వస్తుందా అనే ఆలోచనలో పడేసింది. అయితే కొందరు నిపుణులు మాత్రం దేశ ఆర్థిక భద్రతను కాపాడాలనే ఉద్దేశ్యంతోనే మోదీ ఈ వ్యాఖ్యలు చేశారని చెబుతున్నారు. పశ్చిమ ఆసియా యుద్ధం వంటి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా చమురు ధరలు భారీగా పెరిగాయని.. తద్వారా భారత్ తన విదేశీ మారక ద్రవ్యాన్ని భారీగా ఖర్చు చేయాల్సి వస్తుందని అందుకే పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించమని కోరినట్టు నిపుణులు చెబుతున్నారు. క్లుప్తంగా చెప్పాలంటే, మళ్లీ లాక్డౌన్ పరిస్థితులు రాకుండా ఉండాలన్నా, రాబోయే ప్రపంచ ఆర్థిక సంక్షోభ పరిస్థితుల నుండి సామాన్యులను, దేశ ఆర్థిక వ్యవస్థను రక్షించడానికి, ప్రజల్లో క్రమశిక్షణ, పొదుపు అనే ముందస్తు జాగ్రత్తలను అలవాటు చేసేందుకుకే ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది.

## ఇంటర్ అడ్మిషన్లపై గందరగోళానికి తెర.. యథాతథంగా ప్రవేశాలు!

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లపై నెలకొన్న గందరగోళానికి ప్రభుత్వం తెరదించింది. 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను యథావిధిగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇంటర్ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండటం, అడ్మిషన్లకు సమయం తక్కువగా ఉండటంతో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు. పాఠశాల విద్య తర్వాత డ్రాపవుట్లను తగ్గించేందుకు, సీబీఎస్ఈ తరహాలో 11, 12 తరగతులను పాఠశాలల్లోనే నిర్వహించాలని విద్యా కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో ఇంటర్ను పాఠశాల విద్యలో విలీనం చేయాలని ప్రభుత్వం భావించింది. దీంతో ఇటీవల విడుదల చేసిన ఇంటర్ అడ్మిషన్ల షెడ్యూల్ను బోర్డు రద్దు చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. విలీన ప్రక్రియకు సమయం పడు తుందని, అనేక సాంకేతిక సమస్యలు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. చివరి నిమిషంలో సమస్యల గురించి చెప్పడంపై అధికారుల తీరుపై సీఎం అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. కేవలం విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే ఈ ఏడాదికి పాత పద్ధతిలోనే అడ్మిషన్లకు అనుమతిస్తున్నట్లు స్పష్టం చేశారు.విలీన ప్రక్రియపై విస్తృతంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఎడ్యుకేషన్ పాలసీ కమిటీని సీఎం ఆదేశించారు. ఆ నివేదికపై శాసనసభలో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఊరట లభించింది. ఈ నిర్ణయం పట్ల ఇంటర్ విద్యా జేఏసీ, ప్రైవేట్ జూనియర్ కాలేజీల యాజమాన్యాల సంఘం హర్షం వ్యక్తం చేశాయి.

## 18 కి.మీ రోడ్డుమార్గంలో ప్రయాణించిన ప్రధాని మోదీ...

**హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోదీ తన హైదరాబాద్ పర్యటనలో పెద్ద మనసు చాటుకున్నారు. ఒక వివాహ వేడుకకు తన వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో, చివరి నిమిషంలో తన ప్రయాణ ప్రణాళికను మార్చుకుని అందరి మన్ననలు పొందారు. రాజకీయాలకు అతీతంగా ఆయన తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.వివరాల్లోకి వెళితే, ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చారు. షెడ్యూల్ ప్రకారం, ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ హైదరాబాద్లోని హైటెక్ సిటీలో ఉన్న హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, అదే ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎం.సి. కోటిరెడ్డి కుమారుడు అజిత్ రెడ్డి, ఐపీఎస్ అధికారిణి లక్ష్మి సౌజన్యల వివాహం జరగాల్సి ఉంది.ఈ విషయం ప్రధాని దృష్టికి వెళ్లగానే, ఆయన వెంటనే స్పందించారు. తన భద్రతా ఏర్పాట్ల వల్ల పెళ్లికి హాజరయ్యే దాదాపు 5,000 మంది అతిథులకు, కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని అధికారులను ఆదేశించారు. ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని సూచించారు. దీంతో అధికారులు హెలికాప్టర్ ల్యాండింగ్ను మరోచోటికి మార్చి, అక్కడి నుంచి ప్రధాని దాదాపు 18 కిలోమీటర్ల దూరం రోడ్డు మార్గంలో ప్రయాణించి కార్యక్రమ వేదికకు చేరుకున్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజీనామాకు డిమాండ్: వనపర్తిలో ఎన్ ఎస్ యూ ఐ గర్జన!

**వనపర్తి :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్పై నమోదైన పోక్సో (ఖూఅూ) కేస్ రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో ఎఖఅఅ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి పిలుపు మేరకు, వనపర్తి జిల్లా కేంద్రంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు బి.శ్రీకాంత్ ఆధ్వర్యం లో ఉవ్వెత్తున నిరసన చేపట్టడం జరిగింది.ఒక మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు ఎంతటి వారైనా సరే, చట్టం ముందు మోకరిల్లాల్సిందే. రాజకీయ పలుకుబడితో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఎన్ ఎస్ యూ ఐ హెచ్చరించింది. బేటీ బచావో ? బేటీ పడావో" అని ప్రగల్భాలు పలికే బీజేపీ నాయకులు, తమ స్వంత ఇంట్లోనే మహిళల భద్రత గాలికి వదిలేశారని నాయకులు మండిపడ్డారు. బాధితురాలికి న్యాయం జరగాలంటే బండి సంజయ్ తక్షణమే తనమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితుడికి అత్యంత కఠినమైన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేస్తూ వనపర్తి వీధుల్లో నిరసన హోరు వినిపించారు.అధికార గర్వంతో ఆడబిడ్డల ఆత్మగౌరవంతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోం. చట్టం తన పని తాను చేయాలి, బాధితురాలికి సంపూర్ణ న్యాయం కలగాలి.ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు బి. శ్రీకాంత్ , అనిల్ , శివ , అబ్రార్ , రఫీక్ , నరేష్ , కార్తీక్ , రాజు , భాను , శివాజీ , పవన్ , తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సేవా సమితి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి.

**వనపర్తి :** పెబ్బేరు మండలం జనుంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రెడ్డి సేవా సమితి భవన నిర్మాణానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కమ్యూనిటీ పరమైన అభివృద్ధి జరగడం శుభసూచకమని గ్రామాలోని అన్ని సంఘాలు బలోపేతం అయిన రోజున గ్రామం బలపడుతుందని ప్రతి ఒక్క సంఘం బలపడాలని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు.గ్రామాలలోని ప్రతి సంఘం అభివృద్ధి చెందాలని అందుకు; తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెడ్డి సేవా సమితి సభ్యులు నా మనసును తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీసేందుకే సమ్మర్ క్యాంపుల నిర్వహణ:

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల :** నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులకు ఒత్తిడి కలగకుండా,వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం నుండి ఈ నెల 17 వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాల సందర్భంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంపు ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలు క్షేత్ర స్థాయిలో వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలు నిర్వహించడానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈరోజు జిల్లాలోని 9 పీఎంశ్రీ పాఠశాలతో పాటు, కేజీబీవీ రుద్రంగి లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజువారీగా ఈరోజు నుండి 17 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, మండల విద్యాధికారి రఘుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వినతులు స్వీకరించిన అదనపు ఎస్పీ ఎన్బి రత్నం


**మహబూబ్ నగర్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను అదనపు ఎస్పీ ఎన్బి రత్నం నేరుగా స్వీకరించి శ్రద్ధగా విన్నారు. ప్రజలు తమ సమస్యలను వివరించగా, వాటిని పరిశీలించిన అదనపు ఎస్పీ సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకుని బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎన్బి రత్నం మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి వేగవంతమైన పరిష్కారం చూపేందుకు ఒక వేదికగా పనిచేస్తోంది. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నాము" అని పేర్కొన్నారు.

## ఔట్ సోర్స్ ఉద్యోగులకు ఎంపి ఈటల మద్దతు

**హైదరాబాద్ :** అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆర్థిక శాఖ కిందకు వస్తారు. వీరి సమస్యలు అన్నీ నాకు అవగాహన ఉన్నాయి. ?మీరు పెట్టిన అన్ని డిమాండ్స్ కూడా అమలుచేయగలిగినవే. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల దగ్గర 18% సర్వీస్ టాక్స్ వసూలు చేయడం దారుణం. ఇది న్యాయం కాదు. వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. ప్రభుత్వమే దోపిడీ చేస్తే ఎలా అని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఎంపి సోమవారం నాడు తెలంగాణ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేయేసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈటల మాట్ఆడుతూ ఈ ఉద్యోగులు ఇళ్లు కిరాయి, పిల్లల ఫీజులు, హాస్పిటల్ ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు డబ్బులు ఇచ్చి ఉద్యోగాల్లో చేరుతున్నారు. మధ్యలో ఉన్న ఏజెన్సీలు వారికి ఇష్టం వచ్చినట్టు ఉద్యోగులను తొలగిస్తున్నారు. ?ఏజన్సీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్న. ఉద్యోగ భద్రత ఇవ్వాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ఇప్పుడున్న ఏజన్సీ వారు ప్రతి నెలా జీతం ఇవ్వాలి. పెద్దవాళ్లు ఎట్లన్నా బ్రతుకుతారు, వీరు ఎలా బ్రతకాలనే ఆలోచన చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు. పీఎఫ్, ఈఎస్ఐ లు ఏజన్సీలు ఖచ్చితంగా కట్టాలి. లేకపోతే చర్యలు తీసుకోవాలి. హెల్త్ కార్డులు ఇవ్వాలి ?చనిపోతే కోటి రూపాయలు వచ్చేలా ఇన్స్యూరెన్స్ చేయించాలి. ?మానవత్వం లేకుండా లక్షల మంది కుటుంబాలతో చెలగాటమాడవద్దు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు లేకపోతే ఆఫీస్లు కూడా నడవవు. ?ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఇలాంటి వారి బ్రతుకులు మాత్రం మారడం లేదు. పాలకులు మానవత్వంతో స్పందించినప్పుడే ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. మేము ఏ పార్టీలో ఉన్నా పేదల కోసం మాట్లాడతాము. మీ సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాట కార్యాచరణ రూపొందించండి? నా సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.

## బండి భగిరథ్ ను అరెస్టు చేయాలని బీఆర్ఎస్ నిరసన


**నాగర్ కర్నూలు :** బండి సంజయ్ కుమారుడు భగీరథపై కేసు నమోదు చేసిన పోలీసులు, ఇంకా ఎందుకు అరెస్ట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని వెంటనే బండి సంజయ్ కొడుకును అరెస్ట్ చేయాలని నాగర్కర్నూల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేసారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాష్ట్ర హోమ్ శాఖను దగ్గర పెట్టుకున్న రేవంత్ రెడ్డి కుమ్మక్కై కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. మైనర్ బాలికకు న్యాయం చేయకుండా, బండి సంజయ్ కుమారుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్రంలో పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు.




# ముంబైలో గ్రాండ్‌గా 'పెద్ది' ట్రైలర్ లాంచ్..

## పాన్ ఇండియా మార్కెట్‌పై భారీ ఫోకస్!

టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న పెద్ది సినిమా ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే పోస్టర్లు, గ్లింప్స్‌తో భారీ హైప్ తెచ్చుకున్న ఈ చిత్రం ట్రైలర్‌ను ముంబైలో గ్రాండ్ ఈవెంట్ ద్వారా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేసారు.మే 18న ముంబైలో జరగబోయే ఈవెంట్ ద్వారా ట్రైలర్ విడుదల చేస్తున్నట్టు అఫీషియల్ పోస్టర్ ద్వారా తెలియజేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు హిందీ మార్కెట్‌పై కూడా భారీ స్థాయిలో ఫోకస్ పెట్టిన చిత్ర బృందం, ట్రైలర్ లాంచ్‌ను బాలీవుడ్ మీడియా సమక్షంలో నిర్వహించేందుకు సిద్ధమవడం చర్చనీయాంశం అయింది. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాలకు ముంబై ప్రధాన ప్రమోషనల్ హబ్‌గా మారిన నేపథ్యంలో 'పెద్ది' టీమ్ కూడా అదే స్ట్రాటజీని ఫాలో అవుతోందని తెలుస్తోంది. ఈ ట్రైలర్ ఈవెంట్‌కు చిత్ర యూనిట్‌తో పాటు పలువురు బాలీవుడ్ ప్రముఖులు కూడా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా హిందీ బెల్ట్‌లో సినిమాపై బజ్ పెంచేందుకు ప్రత్యేకంగా మీడియా ఇంటరాక్షన్స్, ఫ్యాన్స్ ఈవెంట్స్ కూడా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. సినిమాలో హీరో పాత్రను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని మాస్ అవతార్‌లో చూపించబోతున్నారనే ప్రచారం ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తి పెంచింది. గ్రామీణ నేపథ్యంతో పాటు భారీ యాక్షన్ ఎలిమెంట్స్, భావోద్వేగ కథాంశం ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలుస్తాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ట్రైలర్ కోసం ప్రత్యేకంగా హై వోల్టేజ్ యాక్షన్ షాట్స్, ఎమోషనల్ డైలాగ్స్‌ను కట్ చేస్తున్నారని సమాచారం. ముంబైలో ట్రైలర్ లాంచ్ నిర్వహించడం వెనుక మరో ముఖ్య కారణం హిందీ మార్కెట్‌లో భారీ ఓపెనింగ్స్ సాధించాలనే లక్ష్యమేనని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇటీవల దక్షిణాది సినిమాలకు ఉత్తరాదిలో పెరుగుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని మేకర్స్ భారీ ప్రమోషన్ ప్లాన్ రూపొందించినట్లు తెలుస్తోంది. ఇక సోషల్ మీడియాలో కూడా 'పెద్ది'పై ఇప్పటికే భారీ చర్చ జరుగుతోంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. మొత్తానికి ముంబై వేదికగా జరగనున్న 'పెద్ది' ట్రైలర్ లాంచ్ ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో మరింత బలంగా నిలబెట్టే ఈవెంట్‌గా మారనుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.






# ప్రియాంకా చోప్రా వారణాసి షూటింగ్ అప్‌డేట్..!

ఎస్ఎస్ రాజమౌళి -మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కీ అప్‌డేట్‌ను ప్రియాంకా చోప్రా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంది. జర్నీలో ఉన్న ప్రియాంకా చోప్రా 'వారణాసి బయలుదేరుదాం'అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టింది. తాజా పోస్ట్‌తో ప్రియాంకా చోప్రా వారణాసి తాజా షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు అర్థమవుతోంది. షూటింగ్‌కు అవసరమైన నీటి కొరత కారణంగా ఇటీవలే వారణాసి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రియాంకా చోప్రా పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



# ఆరు నెలలు నరకం చూశా.. కంట్రోల్ చేసుకోలేక ఏడ్చేదాన్ని - కియారా అద్వానీ

తల్లి అయిన తర్వాత తన జీవితం పూర్తిగా మారిపోయింది అంటుంది బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ. తాజాగా ఆమె ప్రముఖ పాడ్‌కాస్ట్ హోస్ట్ రాజ్ షమానికి ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ సందర్భగా పోస్ట్‌పార్టమ్ (ప్రసవం తర్వాత తల్లి శరీరం, మానసిక స్థితిలో వచ్చే మార్పు) గురించి మాట్లాడుతూ.. ఎమోషనల్ అయింది. 'పాప పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు నరకం చూశా. నాపై నాకే జాలి చూపించుకోవడం కష్టంగా అనిపించింది. చిన్న చిన్న విషయాలకే ఏడ్చేదాన్ని. నా భావోద్వేగాలను కంట్రోల్ చేసుకోలేకపోయేదాన్ని. నా మనసులోని భావాలను స్పష్టంగా అర్థం చేసుకోవడానికి, వాటికి ప్రాధాన్యత ఇవ్వడానికి సుమారు ఆరు నెలల సమయం పట్టింది. ఇంతకాలం కుటుంబం, పని, ఇతరుల గురించి మాత్రమే ఆలోచించిన నేను.. నా కోసం కూడా సమయం కేటాయించుకోవాల్సిన అవసరం ఉందన్న విషయం మాతృత్వం నేర్పింది. ఈ కష్ట సమయంలో నా భర్త సిద్ధార్థ్ మల్హోత్రా చాలా సపోర్ట్ చేశాడు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా.. ప్రతి రోజు రాత్రి నా దగ్గరకే వచ్చేవాడు. డ్రైవ్‌కి తీసుకెళ్లేవాడు. ఆ చిన్న డ్రైవ్స్ కూడా నాకు ఎంతో మానసిక ప్రశాంతతను కలిగించేవి' అంటూ కియారా ఎమోషనల్ అయింది. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# రూ.25 లక్షల ఆఫర్.. ఫామ్‌హౌస్‌కు రమ్మన్నారు.. కానీ

బిగ్‌బాస్ షోతో ఫేమస్ అయిన టాలీవుడ్ బ్యూటీ కిర్రాక్ సీత. బిగ్‌బాస్ సీజన్-8 కంటెస్టెంట్‌గా అభిమానులను మెప్పించింది. మొదట యూట్యూబర్‌గా కెరీర్ ప్రారంభించిన సీత 7 ఆర్ట్స్ సరయుతో కలిసి చాలా వీడియోలు చేసింది. అంతే కాకుండా బేబీ మూవీలో హీరోయిన్ పక్కన ఆకట్టుకుంది. ఈ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్‌గా నెగిటివ్ రోల్‌లో అద్భుతంగా నటించింది. బిగ్‌బాస్ షో మరింత ఫేమ్ తెచ్చుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన ఈ ముద్దుగుమ్మ తనకెదురైన అనుభవాలను పంచుకుంది. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని బయట పెట్టింది. ఓ సారి సినిమా ఛాన్స్ అని కాల్ చేసి అడిగారని తెలిపింది. 7 ఆర్ట్స్‌లో చేసే సమయంలోనే సినిమా ఛాన్స్ ఉందని ఫోన్ చేసి చెప్పారని గుర్తు చేసుకుంది. అయితే ఫామ్ హౌస్‌కి రావాలిని పిలిచారని తెలిపింది. మొదట సరే అన్నా.. కానీ నేను వెళ్లలేదు.. మళ్లీ రెండు రోజుల తర్వాత కాల్ చేసి అడిగారని పేర్కొంది. ఇక్కడికి వస్తే మీకు రూ.25 లక్షలు ఇస్తారని చెబితే నేను సున్నితంగా తిరస్కరించానని సీత వెల్లడించింది. కొంతమంది ఇలా నంబర్ దొరికితే చాలు కాల్ చేస్తుంటారని కిర్రాక్ సీత తెలిపింది. కేవలం టైమ్‌పాస్‌కు కూడా ఇలా కాల్స్ చేస్తారని వివరించింది. ఎలా ఉంటది అని నేను అడుగుతా.. ఇండస్ట్రీ గురించి మీకు తెలుసు కదా?? అని అంటారని పేర్కొంది. అప్పుడు నేను వెంటనే ఇలా అడగడానికి మీకు సిగ్గుందా? అని వెంటనే ఇచ్చిపడేస్తానని సీత వెల్లడించింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.





# ఎర్రమందారంగా డస్కీ బ్యూటీ డింపుల్

ఈ ఏడాది ఇప్పటికే రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన శర్వానంద్.. త్వరలో 'భోగి'తో రాబోతున్నాడు. విలేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తెరకెక్కిస్తున్నారు. సంపత్ నంది దర్శకుడు. ఆగస్టు 28న థియేటర్లలోకి రాబోతున్న ఈ చిత్రం నుంచి ఇప్పుడు డింపుల్ హయాతి ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఇప్పటికే హీరోహీరోయిన్లు అయిన శర్వానంద్, అనుపమ పరమేశ్వరన్ లుక్స్ రిలీజ్ చేశారు. తాజాగా మందారం అనే పాత్రలో డింపుల్ హయాతి లుక్ రిలీజ్ చేశారు. ఇందులో ఎర్రచీరలో డిఫరెంట్‌గా కనిపించింది. ఈ ఏడాది సంక్రాంతికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'లో ఓ హీరోయిన్‌గా చేసినప్పటికీ హిట్ అయితే దక్కలేదు. కెరీర్ ప్రారంభం నుంచి హీరోయిన్‌గా పలు సినిమాలు చేస్తున్న డింపుల్ హయాతికి సరైన సక్సెస్ రావట్లేదు. మరి 'భోగి'లో మందారం పాత్ర అయినా దాన్ని తీసుకొస్తుందేమో చూడాలి?

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharareknadaily@gmail.com